


16వ పేజీలో...


# రామయ్య సేవలో ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 09, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## ఆందోళనకు సిద్ధమవుతున్న..

# తాజా మాజీలు

### నేడు చలో అసెంబ్లీకి వెళ్ళనున్న మాజీ సర్పంచ్‌లు

2 లో..

మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు

బిల్లుల కోసం ఎదురుచూపులు

అప్పుల పాలై నష్టపోయిన తాజా మాజీ సర్పంచులు

కొత్తగూడెం, ప్రభాతవార్త

సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం కావస్తుంది . ఈ ఏడాది జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగియగానే ఫిబ్రవరి 1 నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. సంవత్సర కాలంగా చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు ఆందోళనలు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వినతి పత్రాలు అందజేయడం మంత్రులను కలవడం జరిగిన నష్టాన్ని తెలిపి బిల్లులు మంజూరు చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ డిమాండ్ చేసింది. నేటికీ బిల్లులు బకాయి పడటంతో ఎదురుచూస్తూ వచ్చారు. కానీ నేటికీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు తెచ్చి చేసిన పనులకు వడ్డీ పెరుగుతున్నడంతో తాజా మాజీ సర్పంచులు మరింత అప్పుల పాలవుతున్నారు.

## మట్టి కట్టడాలతో..

# ఆర్థికాభివృద్ధి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

భద్రాచలం, ప్రభాతవార్త : మన గ్రామంలో దొరికే సహజ వనరులతో మట్టి, సున్నం, సిమెంటు కలిపి తయారుచేసిన ఇటుకలతో మనకు కావలసిన హంగులతో ఇంటిని మొదలుకొని వివిధ కట్టడాలు నిర్మించుకొని గాలి, వెలుతురు సక్రమంగా వచ్చే విధంగా ఏర్పాటు చేసుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాక తక్కువ పెట్టుబడితో అందమైన నివాస గృహాలు కట్టుకోవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

ఆదివారం ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీలో మట్టితో సాంప్రదాయ కట్టడాలు, గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి అనుకూలంగా మంచి మన్నిక కలిగిన నిర్మాణాల కొరకు తయారు చేస్తున్న మట్టి ఇటుకులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన






16వ పేజీలో...

# శానిటేషన్ కార్మికులకు జీతాలు రాక వెతలు

అర్థాకలితో అలమటిస్తున్న కార్మికులు

జీతాలు అడిగితే కార్మికులను బెదిరిస్తున్న కాంట్రాక్టర్!

సత్తుపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

అసలే చదువు సంధ్య లేని నిరక్ష్యరాసులు ఆపై వారి అవసరాలను ఆసరాగా చేసుకుని నెలలు తరబడి వారితో వెట్టి చాకిరి చేయించుకొని జీతభత్యాలు ఇవ్వకుండా వెన్నుపోటు పొడుస్తున్న కాంట్రాక్టర్ తీరు వెలుగు చూసింది. ప్రభుత్వ వైద్యశాలలో శానిటేషన్ కార్మికులను పనులు చేయించడానికి ప్రభుత్వం ఓ ప్రైవేటు ఏజెన్సీ ద్వారా పనులు కల్పిస్తుంది.

## ఏడాది పాలనలో కాంగ్రెస్ చేసింది తక్కువ.. చేయాల్సింది చాలా ఉంది

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి



16వ పేజీలో...

# ఆందోళనలకు సిద్ధమవుతున్న తాజా మాజీలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలోనే ఈనెల 7న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సర్పంచులు ఆందోళన చేపట్టారు. నేడు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్ అసెంబ్లీలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలను అందజేసేందుకు తాజా మాజీలు సిద్ధమయ్యారు. ఈ మేరకు సంఘం నాయకులు పిలుపునివ్వడంతో వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆయా గ్రామాల నుండి తాజా మాజీ సర్పంచులు చలో అసెంబ్లీకి వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. ప్రభుత్వము వచ్చే జనవరిలో గ్రామపంచాయతీలకు ఎన్నికలను నిర్వహించ నున్నందున ఈ లోపే ఈలోపే బకాయి పడ్డ బిల్లు చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. నూతన పాలకవర్గాలు ఏర్పడితే తాము చేసిన పనులకు బిల్లులు వస్తాయా అనే సందేహము తాజా మాజీల్లో ఏర్పడింది. ఈ క్రమంలో ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఎక్కువ శాతం మంది కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడంతో మంత్రులు ఎమ్మెల్యేల దృష్టికి సమస్యలను తీసుకెళ్ళేందుకు సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఆశలు పెట్టుకున్న వారికి నిరాశ ఎదురయింది. గత పది మాసాలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తూ ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. రిజర్వేషన్ల గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టి, బిసి సర్పంచులు ఉన్న గ్రామాలలో బిల్లులు నేటికీ చెల్లించక తాజా మాజీలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. పదవిలో ఉన్నప్పుడు కొందరు బలహీన వర్గాలు చెందిన సర్పంచులు రాజీనామాలు కూడా చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లు, కమ్యూనిటీ హాల్స్, మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. సదరు అభివృద్ధి పనులకు నేటికీ బిల్లులు మంజూరు కాకపోవడంతో నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. గ్రామపంచాయతీలకు త్వరలో ఎన్నికలు జరగనున్నందున బిల్లులుచెల్లించాలని ఆందోళనకు సిద్ధమవుతున్నారు. శక్తికి మించి అభివృద్ధి పనులు చేపట్టారు. గత ప్రభుత్వము అభివృద్ధి పనులు చేపట్టని సర్పంచులకు షోకాజు నోటీ సులు జారీ చేశారు. పలువురు సర్పంచులను సస్పెండ్ కూడా చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు బిల్లులు సక్రమంగా రాక తాజా మాజీ సర్పంచులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారు.

# స్టాల్స్ నిర్మాణం పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉండాలి

**-గిరిజన మ్యూజియంలో స్టాల్స్ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయండి**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి దేశ విదేశాల నుండి భక్తులతో పాటు టూరిస్టులు అధికంగా వస్తుంటారని, వారికి గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్క ృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ట్రైబల్ మ్యూజియం మరియు ఆదివాసి వంటకాల నిర్వహణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలో నిర్మాణం చేపడుతున్న గడ్డి ఇండ్లను,టూరిస్టులకు ఆదివాసి వంటకాలు, కోయ, కల్చర్కు సంబంధించిన వస్తువులు అందించే స్టాల్స్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ట్రైబల్ కల్చర్ ఉట్టిపడేలా అన్ని హంగులతో తయారు చేయాలని అన్నారు. అలాగే బొజ్జిగుప్ప, నారాయణపేట గ్రామాలలో ప్రతి పాతకాలం ఇంటికి సంస్క ృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన చిత్రాలు పెయింటింగ్ ద్వారా వేయించాలని, గ్రామంలో ప్రవేశించగానే వెదురుతో తయారుచేసిన కోయకల్చర్ సంబంధించిన వస్తువులు పర్యాటకులకు కనిపించాలని, ఆదివాసి వంటకాలు రాగి జావా జొన్న జావా ఆకుకూరల వంటకాలు టూరిస్టులు ఇష్టపడే విధంగా తయారు చేయాలని అన్నారు. సాయంత్రం బస చేసే టూరిస్టులకు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన వివిధ రకాల డ్యాన్స్ ప్రోగ్రాములు ఏర్పాట్లు చేయాలని, ట్రైబల్ మ్యూజియం మరియు బొజ్జగొప్ప గ్రామానికి ప్రవేశించేముందు పూర్తి స్థాయిలో సోలార్ లైట్లు అమర్చి ఆ ప్రదేశం అంతా గిరిజన సంస్క ృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన మర్యాద పూర్వకమైన వాతావరణం టూరిస్టులకు కలిగేలా చేయాలని అందుకు గ్రామంలోని గిరిజనులు అధికారులు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఈ హరీష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఈవో శ్రీనివాస్, ఆర్ఐ లు వెంకటేశ్వర్లు, నరసింహారావు, పంచాయతీ సెక్రటరీలు స్రవంతి, సురేందర్, ఏపీఎం హేమంత్ ని, ఏపీఎం హెచ్ఆర్డి నాగేశ్వరరావు, శ్రవణ్ కుమార్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలే అమరులకు సరైన నివాళి

**పోటు ప్రసాద్ సంస్మరణ సభలో అమర్జిత్ కౌర్**

**ప్రత్యేక ప్రతినిధి ఖమ్మం ప్రభాతవార్త డిసెంబర్ 8**



ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ బహుముఖ పోరాటాలకు నేతృత్వం వహించి అమరులైన వారికి ప్రజా పోరాటాల కొనసాగింపే సరైన నివాళి అని ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శి అమర్జిత్ కౌర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి కార్మిక నాయకునిగా, కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన పోటు ప్రసాద్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఆమె పిలుపునిచ్చారు. గత నెల 27న మరణించిన సిపిఐ ఖమ్మంజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సంస్కరణ సభ ఖమ్మంలోని పాత మమత మెడికల్ కళాశాలలోని పువ్వాడ ఆడిటోరియంలో జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో అమర్జిత్ కౌర్ మాట్లాడుతూ పోటు ప్రసాద్ కుటుంబం మూడు తరాల నుంచి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ వచ్చారని మూడో తరం వారైనా పోటు ప్రసాద్ విద్యార్థి ఉద్యమంలోనూ, కార్మిక ఉద్యమంలోనూ ఎంతో నిబద్ధతతో పని చేశారని సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ శ్రేణులను ప్రజా పోరాటాలకు సన్నద్ధం చేసేవారని కౌర్ తెలిపారు.

### ప్రసాదు నివాళిగా శత వసంత ముగింపు సభ: కూనంనేని

తుదిశ్వాస వరకు నిబద్ధత, నిస్వార్థంతో కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి కృషి చేసిన పోటు ప్రసాద్కు నివాళిగా సిపిఐ శత వసంతాల జాతీయ స్థాయి ముగింపు సభ ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కొండబాల కోటేశ్వరరావు, గుమ్మడి నర్స య్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శనావు, ఆంధ్రప్రదేశ్ సిపిఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, వనజ, కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, తుమ్మల యుగంధర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పర్సాపద్మ, బాగం హేమంతరావు, బిఎల్ నాయకులు పోట్ల మాధవరావు, జర్నలిస్టు సంఘాల నాయకులు కె. రాంనారాయణ, ఎ. ఆదినారాయణ తదిత రులు ప్రసంగించగా గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మ న్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్సి పోట్ల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు ఎస్, సాబీర్ పాషా, మహ్మద్ మోలానా, బి. అయోధ్య, ప్రసాద్ కుమారుడు రాజా సాత్విక్, సతీమణి పోటు నిర్మల, తల్లి సక్కుబాయి, సోదరి. పోటు కళావతి, పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎసికె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి కట్టడాలతో ఆర్ధికాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో ఇంటి నిర్మాణాలు కూడా పాతకాలపు కట్టడాలు తక్కువ పెట్టుబడితో పర్యావరణానికి హాని కలిగించకుండా మట్టితో అందమైన నివాస గృహాలు నిర్మించుకొని జీవనాధారం సాగిస్తే ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఆరోగ్యంగా పది కాలాలపాటు జీవించవచ్చని అన్నారు. మట్టితో తయారుచేసిన ఇండ్లు, టాయిలెట్లు బాత్రూములు మరియు అంగన్వాడి సెంటర్లు ప్రతిదీ మనకు ఇష్టమైన పద్ధతిలో నిర్మించుకోవచ్చని, వీటిని నిర్మాణానికి ఏమీ అంత ఖర్చు కాదని, సహజంగా ప్రతి గ్రామంలో చెరువులు, వాగులు, సెలయేర్లు పరిసరాలలో రకరకాల రాళ్లు లభ్యమవుతాయని, మన పంట పొలాల్లోనే మనకు కావలసినంత మట్టి దొరుకుతుందని, ఇటికల తయారీకి 9 బొచ్చల మట్టి, ఒక బొచ్చే సిమెంటు, ఒక కేజీ తెల్ల సిమెంటును కలిపి కావలసిన సైజులో ఇటుకలు తయారు చేసుకొని వెదురు కర్రలతో మనకు కావలసిన రీతిలో అందమైన ఇంటి నిర్మాణాలు తక్కువ సమయంలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. మట్టి ఇటుకల తయారీ గురించి గతంలో కొంతమందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ తీసుకున్న గిరిజనులు వారి వారి గ్రామాలలో అవగాహన కల్పించి మట్టి ఇటుకలు తయారు చేయడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. స్వచ్ఛందంగా వారి వారి గ్రామాలలో మట్టి ఇటుకలు తయారు చేసుకుని జీవనోపాధి పెంపొందించుకోవడానికి ముందుకు వచ్చే గిరిజన నిరుద్యోగ యువకులకు ఇటుకలు తయారు చేసే యంత్రాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. మట్టితో తయారుచేసిన ఇండ్ల వల్ల అన్ని కాలాలలో వాతావరణం అహ్లాదకరంగా ఉండి ఎటువంటి రుగ్మతలు దరిచేరకుండా మంచి ఆరోగ్యంగా జీవించవచ్చని, అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏమైనా ప్రమాదం సంభవించిన ఇటువంటి గృహాలలో నివసించే గిరిజనులకు ఎటువంటి ప్రాణ నష్టం అనేది జరగదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా వై. విక్రమ్

**ఖమ్మం ,డిసెంబర్ 8, ప్రభాత వార్త**



సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్ ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం నగరంలోని సెయింట్ మేరీస్ స్కూల్ లో సీపీఎం ఖమ్మం డివిజన్ మహాసభ ఘనంగా జరిగింది. ఏకగ్రీవంగా మహాసభల్లో విక్రమ్ ఎన్నికయ్యారు. ఖమ్మం నియోజకవర్గం రాజకీయాల్లో జిల్లా పార్టీ సూచనలు మేరకు తనదైన శైలిలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థి సమస్యలపై పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ ను వేదికగా చేసుకున్నారు. ఇంటర్మీడియట్ ఖమ్మంలోని సిద్ధారెడ్డి కాలేజీలో చేరి ఇక్కడ ఎస్ఎఫ్ఐ కి కళాశాల ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. తర్వాత ఖమ్మం టౌన్ ఎస్ ఎఫ్ ఐ ఉపాధ్యక్షుడుగా పని చేశారు నిత్యం విద్యార్థులతో మమేకమవుతూ విద్యారంగ సమస్యలపై పోరాడేవారు. 2000 సంవత్సరంలో సిపిఎం పార్టీ సభ్యునిగా సభ్యత్వం తీసుకున్న విక్రమ్, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలనే మార్గంగా ఎంచుకున్నారు. వై విక్రమ్ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల పలువురు అభినందించారు.

# అయ్యప్ప మహా పడిపూజ

**పాల్గొన్న మేయర్ దంపతులు**

**ఖమ్మం కార్పొరేషన్ 8 ప్రభాత వార్త**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల శ్రీ ధర్మశాస్తా అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నమహాపడి పూజ మహోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజరామబ్రహ్మం వారితోపాటు ఛైర్మన్ మేకల హనుమంతరావు స్వాములురాజు స్వామి, సరిపుడి నాగేశ్వరరావు, గోపి సందేశ్, మట్ట సతీష్, కిషోర్, ఎస్వీఆర్ ట్రస్టు సభ్యులు, తదితరులుపాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతను కోల్పోయాం

## - పిచ్చయ్య అందించిన సేవలు మరువలేనివి

పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోయామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. రైతు సంఘం(ఏకేఎస్) మాజీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాండురంగపురం గ్రామంలో ఉన్న పిచ్చయ్య స్మారక స్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించి, పూలమాలలు వేసే నివాళి అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లడుతూ పాల్వంచ మండలంలో పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు అనలేని కృషి చేస్తూ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గా అందించిన సేవలు మరువలేనివి అని ఆయన సేవలను స్మరించుకున్నారు. సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించే వాడని, పాలు గ్రామాల ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల



వైపు మళ్లించి పార్టీ, ఏఐటియుసి విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. అయినా ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళులర్పించిన వారు అవుతామని, నాయకులు కార్యకర్తలు ఈ బాధ్యతలు స్వీకరించి ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్మించాలని తద్వారా పాల్వంచ ప్రాంతంలో సిపీఐని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, ముత్యాల కిరణ్ కుమార్, మనేం వెంకన్న, జకరయ్య, లింగేశ్వర్, కొంగర అప్పారావు, ఇరుకులపాటి సుధాకర్, నెల్లూరు సతీష్, సత్యనారయణ, ఎర్రగడ్డ ప్రభాకర్, లాల్ పాషా, పిచ్చయ్య కుమారుడు కొత్త సురేష్, సతీమణి సులోచన, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## - మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల

రుద్రంపూర్, ప్రభాతవార్త:

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. చుంచుపల్లి మండలం పెనగడపలో ఐఎన్టీయూసి ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో హాజరైన వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో





అంచెలంచలుగా చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నుంచి 25 రోజులలోనే రెండు లక్షల లోపు అప్పు ఉన్న 22,22,067 మంది రైతులకు రూ. 18 వేల కోట్లు చెల్లించిందన్నారు. గత ప్రభుత్వం రెండు సార్లు రుణమాఫీ చేసి 21 వేల కోట్లు రైతులకు చెల్లించిన ఘనత ఈ ప్రజా ప్రభుత్వానిదన్నారు. ఎన్నికల్లో సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చామని, దానిని అమలు చేస్తున్నామని, వారం లోపల రైతులు అకౌంట్లో ఆ డబ్బులను వేసామన్నారు. ప్రాజెక్టుల ద్వారా ఒక ఎకరం కూడా ఎండకుండా పంటలకు నీరు అందించామని అన్నారు. పదివేల కోట్లు చెల్లించి సీతారామ ప్రాజెక్టు మిగతా నీటిపారుదల ప్రాజెక్టులను నిధుల దుబారా లేకుండా బాధ్యతతో సకాలంలో పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. గతంలో కంటే పంటల విస్తీర్ణం, దిగుబడి పెరిగిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా రూ. 10,440 కోట్లు చెల్లించామని, గతంలో గిట్టుబాటు ధర కల్పించడం లేదని ధర్నాలు చేసిన రైతుల చేతులకు బేడీలు వేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని, కల్లాల మీద ప్రాణాలు వదిలిన రైతులను గత ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ, ఎమ్మెల్యేలు కానీ, కనీసం పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. ఇదే వేదికపై సన్న వడ్లకు లక్షా 19వేలు పొందిన కట్టా సాంబశివరావు, 62 వేలు బోనస్ పొందిన ముగితే కరుణాకర్ మాట్లాడుతు ధాన్యం అమ్మిన రెండు రోజుల్లోనే తమకు బోనస్ వచ్చిందని తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ నర్సింహారావు, మాజీ సర్పంచ్ లు కళావతి, జగదాంబ, పెనగడప నాగరాజు, పేపర్ల దుర్గారావు, మాలోత్ లక్ష్మణ్, కట్టా సంతోష్, కోరం కృష్ణ, నసీరుద్దీన్, మన్నే శ్రీనివాస్, ఆకిరెడ్డి వెంకన్న, కట్టా శ్రీను, మన్నెం వెంకటేశ్వర్లు, గురుమూర్తి, కట్టా వెంకయ్య, గోరె బాబు, అల్లి వినయ్, అజ్గర్, జలిల్, లడ్డా , మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల,ప్రభాతవార్త :

చర్ల మండల కేంద్రంలో మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీం చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ... టీం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో 158వ వారంకు చేరుకుందని అన్నారు. కాగా ఆదివారం పెద్దాడ వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని సతీమణి పెద్దాడ ప్రమీలాదేవి, కుమారుడు పీ.వీ.నరసింహారావులు పంపిన



విరాళంతో 200ల మందికి అన్నదానం చేశామని అన్నారు. పేదవారి ఆకలి తీర్చడానికి ఈ వారంతపు అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దాతలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో దొడ్డి రమణారావు,



ముమ్మనేని అరవింద్, మాజీ ఉపసర్పంచ్ శిరిపురపు శివ, దొడ్డ ప్రభుదాస్, పాశికంటి సంతోష్, దొడ్డి సూరిబాబు, ఉమ్మలేటి మల్లికార్జునరావు, పున్నం రామకృష్ణ, భూక్య నరేష్, తదితరులు తమ సేవలందించారు.

# నేరాలు-దారుణాలు

## అయ్యప్ప మాలధారుల ఆధ్వర్యంలో అన్నదానం



తల్లాడ, డిసెంబర్ 08, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో అయ్యప్ప మాల ధారులు శబరిమలైకు బయల్దేరుతుండగా మేళతాళాలతో వీడ్కోలు పలికారు. స్థానిక శ్రీలక్ష్మీ నరసింహ ఫ్రూట్స్ దుకాణం సమీపంలో అయ్యప్ప దీక్ష అనంతరం శబరిమలై వెళుతుండగా అయ్యప్పల మాల ధారుల కుటుంబ సభ్యులు



పెద్ద సంఖ్యలో తరలిరాగా, అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై బి. కొండలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెరిక నాగేశ్వరరావు, ఈలప్రోలు లాలయ్య, మొక్కా బసవయ్య, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పొన్నం శ్రీకాంత్, బొడ్డు మల్లయ్యస్వామి, సత్యం, దూపాటి భద్రరాజు, దూపాటి నరేష్‌రాజులు ఎస్సైను ఈ సందర్భంగా సన్మానించారు. ఆలయ అర్చకులు మణికంఠ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కలుపు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

పాల్వంచ క్రైం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:

మద్యానికి బానిసైన వ్యక్తి క్షణికావేశంలో కలుపుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ మండలం నాగారం కాలనీకి చెందిన భూక్యా వీరు కూలీ పని చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన వీరు తరచూ భార్య లక్ష్మీతో గొడవపడేవాడు. మద్యం సేవించి ఏ పనికి పోకుండా ఇంట్లోనే ఉండటంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. తనకు మద్యానికి డబ్బులు ఇవ్వాలని మృతుడు గొడవ పెట్టుకోగా తన వద్ద లేవని భార్య చెప్పి పనికి వెళ్లిపోయింది. దీంతో క్షనికావేశంలోమృతుడు ఇంట్లో ఉన్న కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే అతన్ని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు ఏఎస్సై సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి కుమార్తె సారక్క, కొడుకు ఈశ్వర్‌లు ఉన్నారు.

## సాయి మాలదారులచే రథోత్సవం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయిబాబా వారి మందిరము లో ఆదివారం సాయి మాల ధరించిన స్వాములచే బాబా వారికి రథోత్సవ కార్యక్రమం జరిగింది. ఊరేగింపుగా బాణసంచాతో గోదావరికి బాబా వారి ఉత్సవమూర్తిని తీసుకువెళ్లి గోదావరిలో చక్రస్థానం, అభిషేకం చేయించి మరల ఆలయానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్,సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చండి

-ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

వెంకట్రావుకు వినతి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో నివసిస్తున్న నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ఆదివారం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ.... భద్రాచల పట్టణంలో అనేక సంవత్సరాలుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలు సొంత ఇల్లు లేక అనేక సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో జీవనానికి కొనసాగిస్తున్నారని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వంలో పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు దక్కుతాయని ఆశతో ఉన్నవారికి నిరాశ మిగిలిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన



పేదల సొంతింటి కల నెరవేరుతుందని అనుకునే లోపే మరల భంగపాటు జరిగిందని ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో మనుబోతుల చెరువు ప్రాంతంలో నిరుపేదలు తాత్కాలిక గుడిసెలు ఏర్పాటు చేసుకున్నప్పుడు అప్పటి తహసిల్దార్, ఆర్డీవో ఇచ్చిన హామీలను కూడా పట్టించుకోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పేదలు తమకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని అమర నిరాహార దీక్ష చేసిన సందర్భంలో అప్పటి ఆర్డీవోతో మహాజననేత మందకృష్ణ మాదిగ ఫోన్ ద్వారా వివరణ అడగడంతో సొంతిల్లు లేని నిరుపేదలకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన మాకు ఇవ్వకుండా వేరే వారికి ఇవ్వడంతో గతంలో ఎమ్మార్వో ఆర్డీవోలు మాకు ఇచ్చిన హామీలనునెరవేర్చాలని, భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు. మాదిగ మహిళ సమైఖ్య జిల్లా ఉపధ్యక్షులు కొప్పుల నాగమణి, జిల్లా కార్యదర్శి గద్దల కృష్ణ వేణి, మహాజన మహిళ సమైఖ్య జిల్లా ఉపధ్యక్షురాలు కుంచర్ల కుమారి, మండల నాయకులు ఉషారాణి, దుబ్బికుంట మేరీ, పెద్దింటి లలిత కుమారి, రావుల నిర్మలమ్మ, కోట కల్యాణి, స్వాతి, పార్వతి, రహీమా, కృష్ణ వేణి, సాయి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహావాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

దుమ్ముగూడెం మండలం శ్రీనగర్ కాలనీలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. తొలుత ఈ వైద్యశిబిరాన్ని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.చైతన్య, డా.ఎస్.ఎస్.రాజు, డా.పీ.రాజశేఖర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.చైతన్య మాట్లాడుతూ ...మారుమూల గ్రామమైన శ్రీనగర్ కాలనీ గ్రామంలో చిన్నపిల్లల కోసం ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ వైద్యశిబిరంలో యూఎస్ఏ, యూకేకు చెందిన డాక్టర్లు ఎస్.ఎన్.రాజు, భద్రాచలం స్వాతి పిల్లల హస్పిటల్ వైద్యుడు పీ.రాజశేఖర్‌లు నవజాత శిశువు నుంచి 14 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న సుమారు 150 మంది పిల్లలను పరీక్షించి చికిత్సలు నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో రూ.80వేల విలువ గల మందులను ఉచితంగా అందించారు. వైద్యశిబిరం అనంతరం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించిన డాక్టర్లను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జిలకర నాగరాజు, కొప్పుల మురళి, జిలకర చంటి, కంచర్ల నాగరాజు, జుంజురి జైసింహాలతో పాటు కమల, రాజశేఖర్, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



## పొగాకు జయరాం అబద్ధపు ప్రకటనలు మానుకోవాలి

-పినపాక నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు నారాయణ దొర

*సారపాక, ప్రభాతవార్త :*

పినపాక నియోజకవర్గంలో తెలుగు యువత రాష్ట్ర నాయకుడు పొగాకు జయరాం పర్యటనలు మొదటి నుండి పినపాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో విభేదాలు సృష్టించడానికే ఆయన పర్యటనలు కొనసాగిస్తున్నాడని, గతంలో జానంపేట లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకి వచ్చి విభేదాలు సృష్టించినాడని పినపాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారాయణ దొర ఆదివారం ఒక ప్రకటన ద్వారా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..కొంతమంది అనుచరులుగా పెట్టుకుని పార్టీ నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇటీవల బూర్గంపాడు మండలంలో వచ్చి అబద్ధపు ప్రకటన చేశారని, పినపాక నియోజకవర్గం లో సభ్యత్వ నమోదు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే ప్రథమ స్థానంలో ఉన్నది ,రాష్ట్ర నాయకులకు వ్యక్తిగత ఐడి ఇచ్చి ఎవరి ఐడి పైన ఎన్ని సభ్యత్వాలు జరిగాయనే సమాచారం రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ఎప్పటికప్పుడు తెలుస్తుందని ప్రశ్నించారు. అందులో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన నాయకుడిగా పినపాక నియోజకవర్గం నుండి పోటు రంగారావుకు ఘనత దక్కిందని, రాష్ట్ర నాయకత్వం ప్రతిరోజు జరిగే టెలికాన్ఫరెన్స్ లో ఈ విషయాన్ని పదేపదే చెబుతున్న విషయం అందరికీ తెలుసు అని, అయినా, జయరామ్ ఇక్కడికి వచ్చి తన అనుచర రాలైన మాధవి లత అందరికంటే అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేసినట్లుగా తప్పుడు ప్రకటన చేశాడని ఆరోపించారు. ఇటీవల మహబూబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రామచంద్ర రావు వచ్చి పోటు రంగారావును అభినందించిన విషయం అందరికీ తెలుసునని గుర్తు చేశారు. జయరాం పర్యటనలు సభ్యత్వాలు నమోదు బలహీనంగా ఉన్న నియోజకవర్గాలలో పర్యటించి క్యాడర్‌ను ఉత్తేజపరిచి సభ్యత నమోదును పెంచడానికి ప్రయత్నిస్తే బాగుంటుందని సూచించారు. అంతేకానీ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో సభ్యత్వాలు ముమ్మరంగా కొనసాగుతున్న పినపాక నియోజక వర్గం వచ్చి వర్గ విభేదాలను సృష్టించడానికి ప్రాధాన్యత ఇవ్వటం మానుకో వాలని సూచిస్తున్నామని తెలిపారు. ఖండించిన వారిలో టీడీపీ నాయకులు చలపతిరావు, జగదీష్‌రావు, ఉన్నారు.

## దేవాలయంపై జరిగిన దాడికి ఖండన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

బంగ్లాదేశ్‌లోని ఢాకా జిల్లా ఫౌర్‌గ్రామంలో హిందూ దేవాలయాలపై దాడి చేయడం హేయమైన చర్య అని టీటీడీ హెచ్‌డీపీపీ ధర్మాచార్య, లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ధార్మిక, ఆధ్యాత్మిక కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. బంగ్లాదేశ్‌లో హిందువులను లక్ష్యంగా చేసుకుని పుష్కరులు హిందూ దేవాలయాలపై దాడి చేయడాన్ని ఆయన ఖండించారు. భారత ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో ఒత్తిడి తెచ్చి హిందూ దేవాలయాలపై, హిందూవులపై రక్షణ కోసం కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మేమెంతో మాకంత వాటా కావాలి

-బీసీ ఐక్య వేదిక

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం బీసీ ఐక్య వేదిక 33 కులాల కన్వీనర్ల సమావేశం ఆదివారం గోల్డ్ స్మిత్ కాలనీలోని శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మండపంలో కన్వీనర్ బొలిశెట్టి రంగారావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో కో.కన్వీనర్లు కడియం రామాచారి, తాళ్ల రవికుమార్, బండారు నాగేశ్వరావు, అనుగోజు నరసింహాచారి, మేకల మల్లుబాబు, కోపానటి శాంతరావు, అనుమల్ల గంగాధర్, గండేపల్లి హనుమంతరావు ,కొమ్మనపల్లి రమణ, ఏకుల రామచందారావు పాల్గొని మాట్లాడుతూ ... ఈ 75 సంవత్సరాల నుండి బీసీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని, ఇప్పుడు బీసీ లు చైతన్యం అయ్యారని వచ్చే ఎన్నికల్లో బిసిలకుపినపాక నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు నారాయణ దొర ఖండన సరియైన ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు కనుమరుగయ్యే పరిశీతి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ కులగణన అనంతరం బీసీల 50 రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు. మేమెంతో మా కంత వాటా ఇవ్వాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే కేంద్రం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈడబ్ల్యూఎస్ స్కీంను వెంటనే తొలిగించాలని ధీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బీసీ ఐక్యవేదిక బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కమిటీ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమం లో 33 కులాలు సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



సోమవారం భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## విగ్రహాలపై కాదు ప్రజా పాలనపై దృష్టి పెట్టాలి

**- అనవసరంగా ప్రజాధనాన్ని వృథా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ**

*కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*



తెలంగాణ తల్లి విగ్రహం మార్పుతో ఉద్యమాల ఊపిరిగా సాగిన తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలకు దెబ్బ తీసినట్టేనని, విగ్రహాలపై కాదు ప్రజా పాలనపై దృష్టి పెట్టాలని, విగ్రహాల మార్పుతో అనవసరంగా ప్రజాధనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వృథా చేస్తున్నదని, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే బతుకమ్మను లేకుండా చేస్తారా..!? అని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహాల రూపకల్పనలో మార్పులు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానా అనవసరంగా ఖర్చు పెట్టాల్సి వస్తుందని పేర్కొన్నారు. విగ్రహాలను మార్చడం వల్ల ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని, రాష్ట్ర సంస్కృతిని చాటిచెప్పే అనేక అంశాలు ఇందులో కనిపించడం లేదని అన్నారు. కొత్త విగ్రహం కిరీటంతో సహా అసలు డిజైన్‌లో ఉన్న అనేక కీలక లక్షణాలు లేవని, తెలంగాణ ఆత్మగౌరవానికి, స్వయం పాలనకు ప్రతీక అయిన కిరీటం తొలగించారని, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే సంప్రదాయ పూల పండుగ బతుకమ్మను లేకుండా చేశారన్నారు. తెలంగాణ ప్రజలకు భావోద్వేగ, సాంస్కృతిక సున్నితత్వం కలిగించే విగ్రహంలో చేసిన మార్పులను రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం తయారీకి ప్రొఫెసర్ జయశంకర్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వంటి దిగ్గజాలు సహకరించారని గుర్తు చేశారు. ఇలాంటి చర్యల వల్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని, ఇది వివాదాన్ని మరింత పెంచుతుందని హెచ్చరించారు. ఈ విగ్రహాన్ని ఎంతో గౌరవంగా ఉంచుకునే తెలంగాణ ప్రజల మనోభావాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని, ఈ చిహ్నానికి అనవసరమైన మార్పులు జరగకుండా చూడాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు. విగ్రహాలపై కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాలని హితవు పలికారు. 2006లో ఉద్యమ సమయంలో అన్ని పార్టీలుగా జేఏసీగా ఉన్న నాడే రూపకల్పన చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మార్పు చేయడం సొంత ప్రయోజనాల కోసం కొందరు మెప్పుకోసం ఇలా చేయడం తగిన చర్య కాదు పాత విగ్రహం నే కొనసాగించాలని డిమాండ్ చేయడం జరిగింది.

## ఇసుక,కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక, కంకర, మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్, కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో, దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు. మమ్ముళ్ళ మత్తుకు అలవాటు పడిన కొన్ని శాఖల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. పిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్ లు తెలరవాలని అదేవిధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని మరియు బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చెయ్యాలని కోరినారు లేనియెడల బీఎస్పీ తరుపున పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి: కొత్వాల



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

తెలంగాణాలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభ్యర్థులను గెలిపించి, తమ సత్తా చాటాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో కొత్వాల స్వగృహంలో యూత్ కాంగ్రెస్ కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కొంతమంది కమిటీ సభ్యులు కొత్వాలను కలవగా, ఆయన వారిని శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... పార్టీ కార్యకర్తల కృషి వలనే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో విజయదుందుభి మోగించిని అధికారంలోకి వచ్చిందన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజలను పార్టీ వైపు మళ్లించాలని కొత్వాల వారిని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వీరమల్లు గణేష్, మెలిగ మహేష్, బండి నాగరాజు లను సన్మానించారు.

## ఘనంగా గంటసాల 103వ జయంతి



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

అమరగాయకుడు, గాన గంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర్‌రావు 103వ జయంతి వేడుకలను పాల్వంచలోని స్థానిక పూర్ణ టీ స్టాల్ సెంటర్‌లో ఖాసీం మెగా ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సినీ రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఘంటసాల పాడిన పంటలు, రచనలు అన్నింటిని గుర్తు చేశారు. సందర్భంగా ఖాసీంను, బాషాను అభినందించారు. పట్టణ ఎస్సై రాఘువ, మంతపురి రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యార్మీ షరీఫ్ కార్యక్రమంలో పాల్గొన్న వనమా



*కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం జామియా మజీద్ నందు గ్యార్మీ షరీఫ్ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ఆ యొక్క దేవుని ఆశీస్సులు పొంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఏ రజాక్ అన్వర్ భాష అడ్వకేట్ సాదిక్ గౌస్ భాయ్ యాకూబ్ కాద్రి కరీం సాబ్ ముస్లిం సోదరులందరూ పాల్గొనడం జరిగింది . ఈసందర్భంగా అందరికీ అన్నదానం చేశారు.

## అధికారులు సకాలంలో హాజరుకావాలి

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం



*అళ్లపల్లి డిసెంబర్ 08 ప్రభాతవా ర్త*

మండల కేంద్రంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు కఠిన నియమాలతో ప్రతి రోజు ఉదయం స్వామివారిని దర్శించుకొని అల్పాహారం మధ్యాహ్నం భిక్ష, రాత్రి అల్పాహారం తీసుకుంటారు. ఈ సందర్భంగా రామాలయ ఆలయంలో అబ్బు నాగేశ్వరరావు జానకమ్మ దంపతుల కుమార్తె అనూష ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం భిక్ష ఏర్పాటుచేసి అయ్యప్ప స్వాములు వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు నరెడ్ల వెంకన్న డాక్టర్ శ్రీను వజ్రమ్మ ముత్యమాచారి శ్రీనివాస్ ప్రవీణ్ కృష్ణ బూరుగడ్డ రాములు సిరినోముల శ్రీనివాస్ సతీష్ రామకృష్ణ లు అయ్యప్ప స్వాములకు భిక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## తెలుగు ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఘంటసాల

**- రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:*

తన గాన మాధుర్యంతో తెలుగు ఖ్యాతిని జాతీయంగా, అంతర్జాతీయంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఘంటసాల అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా పాల్వంచ మున్సిపల్ ఆఫీస్ రోడ్ లో ఖాసీం మెగా ఈవెంట్స్, శ్రీ వెంకటేశ్వర కళా నాట్య మండలి ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల చిత్రపటానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఘంటసాల గాన లహరి నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలుగు జాతి జీవించి ఉన్నంత వరకు గుర్తించుకోవలసిన గొప్ప వ్యక్తి ఘంటసాల అని కొనియాడారు. భారతీయులందరు పవిత్రం భావించే భగవద్గిత ను గేయరూపంలో పాడి, అందరి అభిమానాన్ని చూరగొన్నారన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నదని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల గాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని కళాకారులు ఖాసీం, బాషా, సైదులు నిర్వహించగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు ఆచార్యులు, మెలిగ మహేష్, కందుకూరి రాము, వెంకటేశ్వర్లు, కాపా శ్రీను, డిష్ నాగేశ్వరరావు, బండి నాగరాజు, మహబూబ్, వీరమల్లు గణేష్, గొడ్ల మోహన్ రావు, పాకలపాటి రోశయ్యచౌదరీ, సాంబయ్య, శ్రీపాద సత్యనారాయణ, గంధం నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్య విధానం ఎన్ఈఎస్ 2020ని రద్దు చేయాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:**
టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐదవ మహాసభల సందర్భంగా ప్రారంభ సభ జిల్లా అధ్యక్షులు బి కిషోర్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ ప్రారంభ సభలో ముఖ్యఅతిథిలుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి, డీసీఎంఎస్ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు,



సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ... నూతన విద్య విధానం ఎన్ఈఎస్ 2020ని రద్దు చేయాలని నూతన విద్యా విధానం వలన కనీస సౌకర్యాలు లేనీ అంగన్వాడీ కేంద్రాలలో నర్సరీ, రెండు తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చింది. దీనివలన ప్రభుత్వ పాఠశాలలో కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందని నష్టదాయకమైన ఎన్ ఇపి20 20 మార్పులైనా చేయాలి లేదా రద్దయిన చేయాలని కోరారు. తదుపరి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్నటువంటి డి.ఏ లను చెల్లించాలని, ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలని, 317 జీవో వలన స్థానికత కోల్పోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు గారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు బి మురళీమోహన్ వి వరలక్ష్మి జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి లు ఎం వెంకటేశ్వర్లు, ఎం. పద్మారాణి, డి. తావూరియా, డి. శ్రీనివాస్, పి. జయ రాజు, రమేష్, గంగాధర్ ,రాము హతిరం, కృష్ణారావు,జిల్లాలోని అన్ని మండలాల ప్రధాన బాధ్యులు టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్



**పాల్వంచ టౌన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:**
మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిని తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దేవస్థాన సంప్రదాయం ప్రకారం వేద పండితులు, అర్చకులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి రజినికుమారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరికి పూజల అనంతరం వేద పండితులు, అర్చకలు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందజేశారు. ఆదివారం కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.

# మైనార్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తాం



**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:**
మైనార్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని, ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్నింటిని సాధించేందుకు నిరంతరం పాటుపడతామని నూతన జిల్లా అధ్యక్షుడు హబీబ్ అల్లాబేగ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఫరూక్ అహ్మద్ ఆదేశానుసారం ఆదివారం నాడు లక్ష్మీదేవిపల్లి మండలం రైతువేదిక దగ్గర జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల అధికారిగా షేక్ రాజా సాహెబ్ వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడుగా హబీబ్ అల్లాబేగ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ముంతాజ్ ఆలీ, కోశాధికారిగా షేక్ యాకుబ్ లతో పాటు అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎండీ గౌస్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎండీ యాకుబ్ పాషా, జాని మియా, మహిళా ఉపాధ్యక్షురాలుగా రఫీయా సుల్తానా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా షేక్ రెహానా, ముస్తఫా, సుధాకర్, ఖాన్, గౌరవ సలహాదారుడుగా ఎండీ యాకుబ్ పాషా(మైనారిటీ జిల్లా అధ్యక్షుడు) ముఖ్య అతిథిలుగా షేక్ సైదులు, సాధిక్ పాషా పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీస్ సమీపం లోని ధర్నా చౌక్ లో 3వ రోజు ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు తెలంగాణా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హాథిరామ్ నాయక్ బృందం పూర్తి మద్దతు తెలియజేస్తూ గత పది పదిహేను సంవత్సరాల నుండి చాలి చాలని జీతం తో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేస్తున్న సమగ్ర ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం సుప్రీమ్ కోర్ట్ జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలి అని తెలియజేశారు. వారు ఉన్న ఉద్యోగం వదులుకోలేక వేరే ఉద్యోగాలకు ప్రిపేర్ అవలేక వయసు పోయి వారి భవిషత్తు అగమ్య గోచరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం వారు చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించి వారికి న్యాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అద్యక్షులు భూక్యా మోహన్, ప్రధాన కార్యదర్శి భట్టు చందు, అర్జున్, భాస్కర్ రావు, భాస్కర్, శైలజ, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో కొత్తగూడెంకి 4 పతకాలు

**కొత్తగూడెం, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:**



తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో కొత్తగూడెం విద్యార్థులు ప్రతిభ చాటారు. శని, ఆదివారాల్లో భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన ఈత పోటీల్లో కొత్తగూడెం నవభారత్ పాఠశాలకు చెందిన కొట్టె సాయి శ్రీ వాత్సవ్ కు బ్యాక్ స్ట్రోక్ 200 మీటర్ల , బ్రేస్ట్ స్ట్రోక్ 200 మీటర్ ల విభాగంలో 2 కాంస్య పతకాలు,బండారి. నాగ చైతన్య బటర్ఫ్లై 200 మీటర్ల విభాగంలో ఒక కాంస్య పతకం సాధించారు. సెంట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన చత్రపతి నాథ్ కు బటర్ఫ్లై విభాగంలో 200 మీటర్స్ పోటీలో రజత పతకం సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను నవభారత్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.వీ.ఎస్ రెడ్డి,సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి,సి ఈ ఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్ కోచులు హనుమంత రాజు,శామ్యూల్ ,సంధ్య,రాంబాబు సామంత్ లు విద్యార్థులను అభినందించారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# కొండయ్యని సత్కరించిన మున్నూరుకాపు సంఘం



**ములకలపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**
ములకలపల్లి ఎపిజిబిబి బ్యాంక్లో గత 20ఏళ్ళుగా దినసరి వేతనంపై పనిచేస్తున్న అలుగుల కొండయ్యను బ్యాంక్ యాజమాన్యం పర్మినెంట్ చేస్తూ ఆర్డర్ ఇచ్చి జగన్నాథపురం ఎపిజివిబి బ్యాంక్కు బదిలీచేసింది. ఈక్రమంలో కొండయ్యను బ్యాంక్ అధికారులు పర్మినెంట్ చేసిన నేపథ్యంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొండయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాపుసంఘం గౌరవ అధ్యక్షులు పువ్వాల మంగపతి, మండల అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, కోశాధికారి అయితా శేషగిరి, బుగ్గారపు సత్యనారాయణ, మరియాల అన్వేష్, శనగపాటి అంజి, రవి, హనుమంతరావు, సూరయ్య, సీతారాములు, సుదర్శన్, శ్రీనివాసరావు, బేబికుమారి పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ములకలపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



ఇటీవల కాలంలో దేశంలో విద్వేష, మతోన్మాద కార్యకలాపాలు పెరిగిపోతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలిద్ ముబష్షిర్ జఫర్ పేర్కొన్నారు. మండలంలోని జగన్నాథపురంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనాదిగా అన్యోన్యంగా, సామరస్యంగా, సోదరభావంతో జీవిస్తున్న దేశ ప్రజల మధ్య విభజన రేఖలు గీసి, విద్వేషం రెచ్చగొట్టి ఒకరిపై ఒకర్ని ఉసిగొల్పి రాజకీయ లబ్ది పొందడం కోసం మతోన్మాద పార్టీలు బలంగా ప్రయత్నిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగానికి బదులు మనస్మృతిని దేశంపై రుద్దాలని ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. దేశ ప్రజలు భజపా కుయుక్తులను అర్థం చేసుకొని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 1947కు ముందున్న ప్రార్థనాలయాలను యదాతథ స్థితిని కొనసాగించాలన్న రాజ్యాంగ ఆదేశాన్ని, రీలిజిఎస్ యాక్ట్ 1991చట్టాన్ని పాలకులు గౌరవించాలని, తెలియకపోతే భారత రాజ్యాంగాన్ని చదువుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నయూముద్దీన్ అహ్మద్, ఎండి ఉస్మాన్ఖాన్, ఫసిఉల్లా, జబ్బార్, ఫరూఖ్, మునీబ్, రంజాన్, అలీ, నసీమా, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా హబీబ్ అల్లాబేగ్

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:**
లక్ష్మీదేవిపల్లి మండలం రైతువేదిక దగ్గర రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ ఆదివారంజిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా షేక్ రాజా సాహెబ్ వ్యవహరించారు, జిల్లా అధ్యక్షుడుగా హబీబ్ అల్లాబేగ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ముంతాజ్ ఆలీ, కోశాధికారిగా షేక్ యాకుబ్ లతో పాటు అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎండీ గౌస్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎండీ యాకుబ్ పాషా, జాని మియా, మహిళా ఉపాధ్యక్షురాలుగా రఫీయా సుల్తానా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా షేక్ రెహానా, ముస్తఫా, సుధాకర్, ఖాన్, గౌరవ సలహాదారుడుగా ఎండీ యాకుబ్ పాషా, (మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ) ముఖ్య అతిథిలుగా షేక్ సైదులు, సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ పోరులో "మడుపల్లి "రాజకీయ ప్రస్థానం....

## చిన్న వయసులోనే గొప్ప బాధ్యతలు....- విద్యార్థి దశ నుంచే అలుపెరగని పోరాటాలు....

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమలు

*చింతకాని డిసెంబర్ 8 ప్రభాత వార్త....*

ప్రభుత్వ పాలకులు వైఫల్యాలను ఎండగడుతూ తనదైన శైలిలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి దశ నుండే ఆలు పెరగని పోరాటాలు నిర్వహిస్తూ అంచలంచెలుగా సిపిఎం పార్టీలోఎదిగినటువంటి కమ్యూనిస్టు యువ నాయకుడు మడుపల్లి గోపాలరావు ఉద్యమ రాజకీయ ప్రస్థానం వివరాలు చింతకాని మండలం తిమ్మినేని పాలెం గ్రామంలో మడుపల్లి వీరయ్య అనుసూర్యమ్మ దంపతుల మూడో కుమారుడు మడుపల్లి గోపాల్ రావు విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు భావజాలంతో పోరాటాలు చేస్తూ ముందుండేవాడు పోరాడితే పోయేదేమీ లేదు ప్రజా సమస్యల పరిష్కారమైతాయనే లక్ష్యంతో పనిచేస్తూ ఉద్యమ బాటకు బాటలు వేసేవాడు... కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా పార్టీలో నమ్మకమైన వ్యక్తిగా అనేక పదవులు అనుభవిస్తూ నేడు మధిర సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంలో ఆయన రాజకీయ ప్రస్థానం ఇలా కొనసాగింది ఇంటర్మీడియట్ ఖమ్మం శారద కాలేజీలో డిగ్రీ సిద్ధారెడ్డి కాలేజీలో చదువుతున్న సమయంలో విద్యార్థి దశలోనే ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఆరు సంవత్సరాలు పనిచేస్తూ అనేక విద్యార్థి సమస్యలపై నిత్యం పోరాడి విద్యార్థి సమస్యలను పరిష్కరించడంలో తన వంతు పాత్ర పోషించేవాడు అదేవిధంగా డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిగా నాలుగు సంవత్సరాలు పనిచేస్తున్న సందర్భంలో అదే సంఘంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మరో నాలుగు సంవత్సరాలు పనిచేసి అఖిల భారత యువజన సంఘాలను బలోపేతం చేయడంలో తన వంతు పాత్ర నిర్వహించేవారు చురుకైన పోరాటాలతో ప్రజా ఉద్యమాల్లో పార్టీకి వీర విధేయుడుగా ఉంటూ సందర్భంలో పార్టీ జిల్లా అధిష్టానం చింతకాని సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది అలా దాదాపుగా 10 సంవత్సరాల పాటు పనిచేసి పార్టీ బలోపేతంలో కీలక పాత్ర వహించాడు ఎప్పటికప్పుడు ఆయా ప్రభుత్వాల వైఫల్యాలను పేదలకు సంక్షేమ పథకాలు అందేందుకు అనేక పోరాటాలు నిర్వహించారు ఆ క్రమంలోని జిల్లా కమిటీ సభ్యుడుగా కొనసాగుతూనే ఈనెల 7వ తేదీన జరిగిన మధిర డివిజన్ మహాసభలో సిపిఎం పార్టీ అది నాయకత్వం మడుపల్లి



గోపాలరావు ను డివిజన్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం చిన్న వయసులోనే పెద్ద బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగా మడుపల్లికి అరుదైన గౌరవం దక్కనుంది డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఆయన యొక్క రాజకీయ ప్రస్థానంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పనిచేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ పని చేసిన వ్యక్తిగా మడపల్లి గోపాలరావు కు పేరుంది ఇంకా అనేక సమస్యలపై పోరాటం చేస్తూ ఉన్నత స్థాయిలో అనేక పదవులు అనుభవించాలని రాజకీయ విశ్లేషకులు ఆకాంక్షిస్తున్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పెంట్యాలకు నివాళులు



*బోనకల్. ప్రభాతవార్త,,*

గోవిందాపురం (లి) గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు పెంట్యాల లక్ష్మీనారాయణ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వీరి కర్మ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు గారు హాజరై లక్ష్మి నారాయణ గారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం బి వి కే నిర్వాహకులు శ్రీనివాసరావు, నాయకులు ఏడునూతల లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యులు పసుపులేటి నరేష్,ఉమ్మినేని రవి, చేబ్రోలు రవి తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన చింతపల్లి



*చింతపల్లి,డిసెంబర్8,ప్రభాతవార్త:*

స్వామియే శరణం అయ్యప్ప ...అయ్యప్ప శరణం స్వామియే శరణం శరణం అయ్యప్ప స్వామి అంటూ అయ్యప్ప స్వాములు మండల కేంద్రంలో సాయి సుమంగళి గార్డెన్స్‌లో సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో గోవిందు భారతమ్మ,నారయ్య కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం 108 కలశములతో అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహా పడిపూజకు మండలంనుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.అయ్యప్ప స్వామి శరణు శరణు అంటూ భక్తులు చేసిన నినాదాలతో చింతపల్లి దద్దరిలింది.ఈ సందర్భంగా 18వ పాదం గురుస్వామి గోవిందు యాదగిరి ఆధ్వర్యంలో ఆలపించిన భక్తి పాటలు,అయ్యప్ప స్వామి భజనలు భక్తులను అలరించాయి.అడుగుకొక దేవతా విగ్రహం ఏర్పాటు చేశారు.పూజారులు శబరిమలలో నిర్వహించిన విధానంలోనే పూజలు చేయడంతో నిజంగా శబరిమలలో ఉన్నామనే భావన భక్తుల్లో కలిగింది.భారీ సెట్టింగులు వేయడంతో కొత్త ఆధ్యాత్మిక ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతిని పొందారు.అయ్యప్ప స్వామి దివ్యరూపాన్ని దర్శించుకొని భక్తులు తన్మయం చెందారు. మాలధారణ చేసిన భక్తులు భజనలు,నృత్యాలు చేస్తూ వస్తుంటే భక్తులు వారి పాదాలను మ్రొక్కి భక్తిని చాటుకున్నారు.మండపంలో శబరిమలై అయ్యప్ప స్వామి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు.అభిషేకం,108 కలశపూజ,పడి పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ముందుకుగా విఘ్నేశ్వర పూజ,సుబ్రమణ్య స్వామి, అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామికి పుష్పాభిషేకంతోపాటు క్షీరాభిషేకం చేసి స్వాముల ఆశిస్సులు పొందారు. మహిళలు భారీ సంఖ్యలో హాజరై స్వాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,ఆంజనేయ స్వాములు, శివ స్వాములు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం లారీ-ద్విచక్రవాహనం ఢీ ఇరువురి మృతి-ఒకరి పరిస్థితి విషమం



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీ సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లారీ, ద్విచక్రవాహనం ఎదురెదురుగా వేగంగా అదుపుతప్పి ఢీ కొన్న సంఘటనలో ఇరువురు అక్కడికక్కడే మరణించగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎపిలోని ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పేరాబత్తుల మనోజ్(26), వీరభద్రం, పాపిడిగూడెంకు చెందిన బి వెంకటేశ్వరావు(54) ఆదివారం ఉదయం ద్విచక్రవాహనంపై ముగ్గురు స్వగ్రామం నుండి దమ్మపేట మండలం వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ మరో లారీని క్రాస్ చేసే క్రమంలో వేగంగా ఢీ కొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న ముగ్గురు ఎగిరిపడ్డారు. ఈ ప్రమాదంలో పేరాబత్తుల మనోజ్, వెంకటేశ్వరావులు అక్కడిక్కడే మరణించగా వీరభద్రంకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీస్‌లు మృతదేహాలను స్థానికుల సహకారంతో వైద్యశాలకు తరలించారు. మృతదేహాల వద్ద కుటుంభీకుల రోదన చూపరులను కంటతడిపెట్టించాయి. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ నాయకుడ్ని పరామర్శించిన వీరయ్య




*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదివారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. మండలపరిధిలోని రేగుబల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోటమళ్ల సంగీతరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై అనారోగ్యం పాలయ్యారు. రేగుబల్లి గ్రామంలోని సంగీతరావు స్వగ్రామానికి వెళ్ళి క్షతగాత్రుడిని పరామర్శించారు. ఆ కుటుంబానికి ధైర్యం తెలిపారు. అనంతరం లక్ష్మీనగరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కొడిమి మల్లేశ్వరి కుటుంబాన్ని పొదెం వీరయ్య పరామర్శించి ఆ కుటుంబానికి సానుభూతిని,సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, జిల్లా మీడియా కమ్యూనికేషన్ కన్వీనర్ కనుబుద్ధి దేవా, నాయకులు శిరపు అప్పలరెడ్డి, నటరాజస్వామి, గడ్డం బాలాజీ, దింగి సందీప్‌రెడ్డి, తరుణ్‌మిత్ర, వాసిరెడ్డి సాంబశివరావు, వరుణ్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణ జిల్లా పెనమలూరుకు చెందిన శ్రీహరి వంశీ రూ.2,02,232ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# కోరిన కోరికలు తీర్చే అమ్మ "శ్రీముత్యాలమ్మ అమ్మవారు"

**-దుమ్ముగూడెంలో వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర తేదీలు ఖరారు**

**-ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి 9 రోజుల పాటు అంగరంగవైభవంగా అమ్మవారి జాతర**

**-శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రారంభమైన జాతర ఏర్పాట్లు**

**-9 రోజుల జాతరలో వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

కోరిక కోరికలు తీర్చే అమ్మగా దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. తరతరాలుగా వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారికి ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి 9 రోజుల పాటు ఆలయ కమిటీ, గ్రామస్తులు, భక్తుల సహకారంతో జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. రెండు సంవత్సరాలకు ఒక్కసారి మాఘమాసంలో ఈ జాతరను నిర్వహిస్తూ వస్తుంటారు. అమ్మవారి 23వ జాతరను 03.02.2025 సోమవారం నుంచి 11.02.2025 మంగళవారం వరకు జాతర నిర్వహించేందుకు గ్రామసభలో దేవాలయ కమిటీ తేదీలను ప్రకటించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఎంతో పెద్ద జాతరగా దుమ్ముగూడెం శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ప్రసిద్ధి. రెండు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే ఈ జాతరకు అమ్మవారిని దర్శించుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు దుమ్ముగూడెం గ్రామం తరలి వస్తుంటారు. అందుకు అనుగుణంగానే ఆలయ కమిటీ గ్రామస్తులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తుంటారు. 9 రోజుల పాటు జాతరలో నిత్య అన్నదాన కార్యక్రమం హైలెట్‌గా నిలుస్తుంది. భక్తులు వివిధ రూపాలలో ఇచ్చిన విరాళాలతో 9 రోజుల పాటు జాతర నిర్వహణ జరుగుతుంది. శ్రీముత్యాలమ్మ అమ్మవారి మహిమలు, అనుగ్రహంపై భక్తులకు అపారమైన నమ్మకం. తమ మనస్సులోని కోరికలను అమ్మవారిని దర్శించుకున్నప్పుడు భక్తులు కోరికలను కోరుతారు. తమ కుటుంబంలోని బాధలు తొలగి అమ్మవారి అనుగ్రహం పొందామనే సంతృప్తితో మొక్కులు తీర్చుకునేందుకు జాతర సమయంలో వచ్చి అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకుంటుంటారు.

**-అమ్మవారి ప్రతిరూపాలైన గరగలు ఊరేగింపు**

---

శ్రీముత్యాలమ్మ అమ్మవారి 9 రోజుల జాతరలో అమ్మవారి ప్రతిరూపాలైన గరగల ఊరేగింపు కార్యక్రమం మూడు రోజులు జరుగుతుంది. జాతర మూడవ రోజు, 6వ రోజు, 9వ రోజు ఈ గరగలు ఊరేగింపు దుమ్ముగూడెం గ్రామంలో ఆశేష భక్తుల జనసందోహం నడుమ గ్రామ పురవీధుల్లో తిరుగుతూ భక్తులు ఇచ్చే ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి గరగలకు భక్తులకు ఇచ్చే మంగళహారతులతో ఊరేగింపు కార్యక్రమాలు జరుగుతాయి. జాతర చివరి రోజున 9వ రోజు అమ్మవారి ప్రతిమలైన గరగల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు రెండు కళ్ళు సరిపోవడంటే అతిశయోక్తి కాదు. విచిత్ర వేషధారణలు,డప్పు వాయిద్యాలు, కొమ్ము నృత్యాలు, వేలాది మంది భక్తులు జన సందోహాల కేరింతల నడుమ చివరి ఊరేగింపు కార్యక్రమం జరుగుతుంది. ఆ ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు దుమ్ముగూడెం గ్రామం వచ్చి ఊరేగింపులో పాల్గొంటారు.

**-9 రోజులు సాంస్కృతిక కార్యక్రమాల**


ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే అమ్మవారి జాతరలో 9 రోజుల పాటు రాత్రి సమయంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులకు, కళాకారులను, భక్తులను అలరిస్తాయి. ఉమ్మడి రాష్ట్రంలో పేరు గాంచిన సినీ, నాటక రంగానికి చెందిన కళాకారులు ప్రసిద్ధిగాంచిన మ్యూజికల్ నైట్స్ ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ సమయంలో దుమ్ముగూడెం గ్రామంలో ఇసుకేస్తే రాలనంత విధంగా ప్రేక్షకులు వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడం ఎంతో అనుభూతి చెందుతుంటారు.

**-అమ్మవారి దేవాలయం ఎంతో ప్రసిద్ధి**

---

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం దినదినాభివృద్ధి చెంది రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిచెందింది. దుమ్ముగూడెం పరిసర ప్రాంత ప్రజలు భారతదేశ నలుమూలల్లో ఎక్కడ నివసిస్తున్నా జాతర నిర్వహించే సమయంలో దుమ్ముగూడెం గ్రామం వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారు. అలాగే భక్తుల్లో కూడా శ్రీముత్యాలమ్మ అమ్మవారిపై ఎంతో విశ్వాసం, నమ్మకం, ఉండడంతో భక్తి భావంతో అమ్మవారిని దర్శించుకుని ఎంతో సంతృప్తికరంగా ఇంటికి వెళ్తుంటారు. దుమ్ముగూడెం గ్రామస్తులు భక్తుల సహకారంతో ఎంతో అభివృద్ధి గాంచిన అమ్మవారి దేవాలయం జాతరకు ముస్తాబు అవుతుంది.





**-23వ జాతరను విజయవంతం చేయండి**

---

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి ,ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. భక్తులు తమ మొక్కుబడులను అమ్మవారికి చెల్లించి జాతర విజయవంతం అవ్వడానికి సహకరించాలని జాతరను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను ముమ్మర పరుస్తున్నట్లు వారు విజ్ఞప్తి చేశారు. జాతరకే వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.





## కమ్మ కుల సోదరులు ఐక్యంగా ఉండాలి

## -మణుగూరు కమ్మ మహాజన వనభోజన మహోత్సవంలో సంఘం నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్08:*

మణుగూరు మండలం కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అర్బన్ పార్కు రథం గుట్ట వద్ద వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు మండల కమ్మ మహాజన సంఘం నాయకులు, డీసీసీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, టెంపుల్ డ్యాన్స్ పౌండర్. ప్రముఖ నృత్య కళాకారిణి కాట్రగడ్డ హిమాన్సీ చౌదరి, మాజీ జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, ప్రముఖ వ్యాపారి దండా రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ కేవీ రావు. వాసిరెడ్డి చలపతి రావులు మాట్లాడుతూ కమ్మ మహాజన సోదరులందరూ ఐక్యంగా ఉండాలని ఎవరి కష్టం వచ్చిన అండగా నిలవాలని అన్ని రంగాల్లో కమ్మ కులస్తులు రాణిస్తున్నారని ప్రతి రంగంలో ముందుండాలని వారు అన్నారు. తొలుత నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల శంకర్, వీరపనేని చెన్నకేశవులు, యలమాటి పూర్ణచందర్‌రావు, ఉడతనేని రామారావు, కందిమళ్ల నర్సింహారావు, దారపునేని హరి, తోటకూర సతీష్, మేదరమెట్ల యాదగిరి, పోశం భాస్కర్,నూకారపు రమేష్, ఈరెల్లి అచ్చయ్య, రవి, శ్రీను, రాము, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన ఓహో...మేఘ... మాల...

## సినీ సంగీత విభావరి

*ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 8 ప్రభుత్వ వార్త:*

స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘంటసాల 102వ జయంతి సందర్భంగా స్వరసుధ మ్యూజిక్ యూనిట్" ఖమ్మం వారి ఆధ్వర్యంలో అలరించిన ఓహో...మేఘ... మాల... సినీ సంగీత విభావరి . ముందుగా పద్మశ్రీ స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు , పద్మవిభూషణ్ ఎస్.పి బాల సుబ్రమణ్యం చిత్రపటాలకు పూలమాలు వేసి జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు . అనంతరం చిన్నారి వినూత్న మరియు వి.లాస్య లచే సినీ నృత్య ప్రదర్శన . ప్రముఖ గాయనీ , గాయకులు శ్రీమతి వి.రేవతి (సుమధుర గాయని హైద్రాబాద్ ) , శ్రీమతి డి. ప్రియాంక ప్రముఖ గాయని (ఖమ్మం) , శ్రీ మతి కీర్తన ప్రముఖ గాయని ( ఖమ్మం) ,శ్రీ కె. మాధవరావు ఎ.ఐ.ఆర్. గాయకులు (మెగా రికార్డ్స్ అఖండ నంది అవార్డు గ్రహీత) , వి.వి. రెడ్డి మెగా రికార్డ్స్ (ఐకాన్ అవార్డ్స్ గ్రహీతలు) సీనియర్ గాయకులు , డి. సత్యానందం సీనియర్ గాయకులు , యం.ఇశ్రాయేలు సీనియర్ గాయకులు , కె. జనార్ధన్ రావు సీనియర్ గాయకులు , యం.డి.జాఫర్, సీనియర్ గాయకులు , ఇసనపల్లి నగేష్ సీనియర్ గాయకులు , పిన్నెల్లి యాదగిరి సీనియర్ గాయకులు పాటలు ఆలపించారు . ఈ కార్యక్రమంలో స్వరసుధ మ్యూజిక్ యూనిట్ ఖమ్మం గౌరవ ముఖ్య సలహాదారులు పారుపల్లి సురేష్ , అధ్యక్షులు సుజనహిత శ్రీమతి డా++ వనం కృష్ణవేణి , ప్రోగ్రాం కన్వీనర్ శ్రీ కె.వి.రమణా రావు , కోశాధికారి శ్రీ పి.జె.వినయ్ కుమార్ , కార్యవర్గ సభ్యులు శ్రీ నాగ సాయి గాయకులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాత గా కళావాచస్పతి శ్రీ జి.రవీందర్ నంది అవార్డు గ్రహీత వ్యవహరించారు



## 10న ఛలో అసెంబ్లీ.

**విద్యా కమిటీ సమస్యలపై పి డి ఎస్ యు ఆందోళన బాట**

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 8 ప్రభాతవార్త :*

విద్యారంగంపై సరైన పర్యవేక్షణ చేయని ముఖ్యమంత్రి తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ డిమాండ్ చేశారు.ఖమ్మంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ పోస్టర్ ఆవిష్కరణ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడాది కాలంలో విద్యారంగం బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేయటానికి నిరసనగా డిసెంబర్ 10న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని, కనీసం బాధిత విద్యార్థులను పరామర్శించకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థులకు నాసిరకమైన భోజనం వడ్డిస్తున్నా పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కూడా విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచారు కానీ ఆరు నెలలుగా బకాయిలను విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,వెంకటేష్ నాయకులు పృథ్వి, శ్రీను నరేందర్,ప్రసాద్,స్టాలిన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే కులం అభివృద్ధి

## గౌడ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమం

### రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 7 ప్రభాత వార్త*

ఖమ్మం పట్టణంలోని ఆదివారం మంచి కంటి భవన్లో జిల్లా అధ్యక్షుడు బూడిద శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ ఉద్యోగ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌడ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ ముఖ్యఅతిథి పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఇటీవల నూతనంగా ఉద్యోగాలు సాధించిన గౌడ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలుపుతూ... గీత కార్మిక కుటుంబాలలో పుట్టి సుమారు 60 మంది ఉద్యోగాలు పొందడం అభినందనీయమని, విద్యతోనే కులం అభివృద్ధి చెందుతుందని కావున గౌడ విద్యార్థులు, విద్యార్థినీలు శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. గౌడ ఉద్యోగులకు ఎల్లప్పుడు గోపా సంఘం సహాయ సహకారాలు అందించడంలో ముందు వరుసలో ఉంటుందన్నారు అనంతరం మరో అతిథి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ...ఖమ్మం జిల్లాలో ఉన్న గౌడులందరినీ ఏకతాటిపై వచ్చేందుకు కృషి చేస్తానని, త్వరలోనే గౌడ విద్యార్థుల సౌకర్యార్థం ఖమ్మం పట్టణంలో గౌడ హాస్టల్ నిర్మించడానికి కృషి చేస్తానని , గోపా భవనం ఏర్పాటు చేయడానికి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గుడిద శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇటీవల ఉద్యోగం పొందిన గౌడ ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకొని రాబోవు కాలంలో మరిన్ని ఉద్యోగాలు పొందేందుకు గౌడ విద్యార్థుల సౌకర్యార్థం కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఉద్యోగాలు పొందిన 60 మంది ఉద్యోగస్తులకు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి క్యాష్ అవార్డుల ప్రధానం ఖమ్మం గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువా మెమొంటో లతో ఘనంగా సత్కరించారు ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ వి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్, మధుసూదన్ గౌడ్, జాయింట్ కలెక్టర్ పర్శ రాంబాబు గౌడ్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ గణేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, గౌడ జేఏసీ రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావుగౌడ్, డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ ,డాక్టర్ శ్రీధర్ గౌడ్, డాక్టర్ గోపగాని సురేందర్ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## కార్మిక సంక్షేమ పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

*ఖమ్మం, డిసెంబర్ 8 ప్రభాత వార్త:*

రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన కార్మిక సంక్షేమ పథకాల హామీలను వెంటనే అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ) ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకన్న, జి రామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రేడింగ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ )జిల్లా కార్యవర్గ సమావేశం ఏ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు వేతనాలను పెంచుటకు ఇచ్చిన 75జీవోలను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పెంచాలని, అదేవిధంగా గతంలో రావలసిన బకాయాలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణ బిల్లును తెలంగాణలో వ్యతిరేకిస్తూ శాసనసభలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్న భోజనంకార్మికులకు రావాల్సిన పాత బకాయాలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, కే శ్రీనివాసు,ఆవుల అశోక్,జిల్లా నాయకులు సి వై పుల్లయ్య,ఎస్కే లాల్మియా, ఎ శరత్ పి రామదాసు, గోసు పుల్లయ్య, కె పుల్లరావు,పేరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు....




## బూడిదంపాడులో టిడిపి సభ్యత్వ నమోదు ముమ్మరం

*రఘునాధపాలెం డిసెంబర్ 7ప్రభాత వార్త*

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో ఉపసర్పంచ్ నల్లమోతు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంకు స్పందన లభించిందని రాష్ట్ర టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు శ్రీ కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు కల్పించిన ఈ అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఉపయోగించుకుని వంద రూపాయల సభ్యత్వ నమోదు తో రెండు సంవత్సరాల పాటు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని పొందాలని కోరారు ఖమ్మం పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని తెలియజేశారు గ్రామాలలో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు నమోదు కార్యక్రమంలో నాయకులు గుత్తా సీతయ్య వడ్డె. విజయ్,గ్రామ నాయకులు తుమ్మలపల్లి నాగేశ్వరరావు మోత్కూరి వెంకటేశ్వర్లు మాటేటి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



## 19వ డివిజన్లో ప్రజా పాలన విజయోత్సవాలు

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 7 ప్రభాత వార్త*

ఖమ్మం నగరంలోని 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా దగ్గర ఉండి డివిజన్ లో చెత్తకుప్పలను ఎత్తించడం, మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రమేష్, జవాన్ నాగరాజు, పాషా, బాల, శివరాం, నర్సిరెడ్డి, శీలం రాము, తీగుళ్లమధు, సాయి, తీగుళ్లవెంకన్న, శ్యామల, మున్సిపాలిటీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.







## నగరంలో సిటిపోలీస్ యాక్ట్ ముందస్తు నిషేధజ్ఞలు,,

### ఏసిపి రమణమూర్తి వెల్లడి,,

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

ఖమ్మం నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా సిటీ పోలీస్ యాక్ట్ నిషేధాజ్ఞలు విధించినట్లు టౌన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్వి రమణమూర్తి తెలిపారు ఈ మేరకు ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు శాంతిభద్రలు దృష్టిలో పెట్టుకొని అనుమతి లేకుండా ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని పేర్కొన్నారు సభలో సమావేశాలు పోలీస్ ఆంక్షలు అమల్లో ఉన్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు ఎవరైనా పోలీసులు నిబంధనలు అతిక్రమించి సమావేశాలు ర్యాలీలు సభలు ఊరేగింపులు నిర్వహించిన ఎడల చట్టపరంగా సిటి పోలీసు యాక్ట్ కింద కేసులునమోదు చేస్తామని తెలిపారు

## త్రివేణి విద్యార్థులు చదువులోనే కాదు సద్గుణాలలోనూ ముందుంటారు

### త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 8 ప్రభాత వార్త:*

త్రివేణి విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా సద్గుణాలలోనూ అందరికంటే ముందుంటారని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. 202324 విద్యా సంవత్సరంలో త్రివేణి పాఠశాల నుండి 10/10 జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి




తల్లిదండ్రులకు ఆదివారం త్రివేణి యాజమాన్యం సత్కారం చేయడం జరిగింది. త్రివేణి పాఠశాలలోని సత్తుపల్లి ఖమ్మం బ్రాంచ్ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ సత్కారాన్ని పొందారుఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ నిత్యం తమ యొక్క నైపుణ్యాలను పెంచుకోవడం కోసం ప్రయత్నం చేయడానికి త్రివేణి ఎల్లప్పుడూ అనుకూలమైన అవకాశాలను కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలైన విద్యార్థుల తల్లిదండ్రులు త్రివేణి పాఠశాల తమకు ఒక మైలురాయి వంటిదని త్రివేణి పాఠశాలలో చదివించడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ కార్పొరేట్ ట్రైనర్ డాక్టర్ వంగిపురపు శ్రీనాథ చార్యులు చేత 2024 25 విద్యా సంవత్సరంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాల గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,ఖమ్మం పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ సత్తుపల్లి త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## క్రీడామైదానానికి స్థలం కేటాయించాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు గొందిగూడెం క్రీడాకారులు**

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 :



అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామానికి చెందిన క్రీడాకారులు ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి క్రీడామైదానానికి స్థలం కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. 3సంవత్సరాల క్రితం గొందిగూడెం గ్రామపంచాయితీలో అధికారులు పార్కు కోసం 5ఎకరాల స్థలాన్ని కేటాయించారని, దానిని క్రీడామైదానంగా కేటాయించాలని సదరు అధికారులను ఆదేశించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఒరుగంటి భిక్షమయ్య, గొందిగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 :



పినపాక మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింహాద్రి మనోజ్‌కుమార్, అశ్వాపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుర్కా అశోక్‌లు ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిశారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అధ్యక్షులుగా వారు గెలుపొందిన సందర్భంగా మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాయంను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా ఎన్నికైన యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక, అశ్వాపురం మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఒరుగంటి భిక్షమయ్య, గొల్లపల్లి నరేష్‌కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 :

మణుగూరు మండలంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో వాహనతనిఖీలు నిర్వహించారు. అనంతరం వలస గొత్తికోయ గ్రామం విప్పలగుంపును సందర్శించారు. కొత్తవారు ఎవరైనావస్తే తమకు సమాచారం అందజేయాలని, వారి వివరాలు తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోరాటమే మార్గం

**- తెలంగాణ యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి**

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 :



విద్యుత్‌రంగం ప్రైవేటీకరణ కోసం కేంద్రప్రభుత్వం నూతన విద్యుత్‌చట్టాన్ని తీసుకువచ్చిందని, ప్రభుత్వరంగ సంస్థల రక్షణకోసం పోరాటమే మార్గమని తెలంగాణ యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని డీవీ రాయల్ ఫంక్షన్‌హాలు నందు నిర్వహించిన యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా 4వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. విద్యుత్‌రంగాన్ని ప్రైవేటుపరం చేసి స్వదేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు అప్పగించడం కోసం కేంద్రప్రభుత్వం 2019లో నూతన విద్యుత్ చట్టాన్ని తీసుకువచ్చిందని ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికి, ఉత్పత్తిరంగానికి, ఆర్థికవ్యవస్థకు విద్యుత్‌రంగం ఇరుసులాంటిదన్నారు. ప్రైవేటు కంపెనీలకు, విదేశీకంపెనీలకు విద్యుత్‌రంగంలో భాగస్వామ్యం కల్పించడం అత్యంత ప్రమాదకరమన్నారు. విద్యుత్ సంస్థలు ప్రైవేటుపరమైతే కార్మికుల హక్కులన్నీ కాలరాయబడతాయన్నారు. తొలుత యూనియన్ సీనియర్ నాయకులు దొంగల వెంకన్న యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ మహాసభలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కొలగాని రమేష్, పులి గణేష్, ప్రసాద్, బుల్లి వెంకటరాజు, గద్దల శ్రీనివాస్, సత్రపల్లి సాంబశివరావు, శ్రీనివాస్, శ్రీనివాస్‌వర్మ, వెంకన్న, సీతారాములు, సత్యనారాయణ, రమేష్, మధు, లీలావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణమహోత్సవం

మణుగూరు,ప్రభాతవార్త,డిసెంబర్08 :



మణుగూరు మండలం పీవీకాలనీలోని అయ్యప్పస్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్యషష్టి సందర్భంగా ఆదివారం శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడిని అభినందించిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం, డిసెంబర్ 08, ప్రభాతవార్త.



ఇటీవల విడుదలైన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో సత్తాచాటి అశ్వాపురం మండలంలో విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బుర్కా అశోక్, వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ ఎన్నికైన సందర్భంగా ఆదివారం మణుగూరు ప్రజా భవన్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పాయం అధ్యక్ష ,ఉపాధ్యక్షుడికి స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ లో సత్తా చాటిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ,యూత్ కాంగ్రెస్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని యూత్ కాంగ్రెస్ ని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పాయం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు, మట్ట వీరభద్రారెడ్డి, పాయం సర్వేశ్వరరావు, పోడియం అనిల్,గుడ్ల వెంకన్న,రాజేష్,పండు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నవోదయ స్కూల్ తరలింపు పట్ల బీఆర్ఎస్ పార్టీ ధర్నా

అశ్వాపురం, డిసెంబర్ 08, ప్రభాతవార్త.



అశ్వాపురం మండలానికి మంజూరైన నవోదయ స్కూల్ ను పినపాక మండలానికి తరలించడం పట్ల నేడు (సోమవారం) బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు కృషితో మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలోని బీజీ కొత్తూరు గ్రామంలో నవోదయ పాఠశాల నిర్మాణం కొరకు భూసేకరణ జరిగిందని, మరియు స్కూల్ వరకు బీ టీ రోడ్డు నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేయగా, ప్రస్తుత ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు మూర్ఖపు ఆలోచనతో నవోదయ స్కూల్ ను పినపాక మండలానికి తరలించడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. మండలంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని కాదని, పినపాక మండలంలోని గోపాలరావు పేటలో రెండు పంటలు పండే భూమిని కేటాయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సీతారామ పంప్ హౌస్ దగ్గర పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మాణానికి 50 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించగా, దానిని కృష్ణ సాగర్ కు తరలించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నవోదయ స్కూల్ ను అశ్వాపురం మండలంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే ధర్నా కార్యక్రమానికి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత రేగాకు లేదు

పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 8.



కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు లేదని, ఆయనకు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీయే అనే విషయం ఆయన గుర్తుంచుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసాల పార్టీ అని రేగా కాంతారావు విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యేగా కాంతారావును గెలిపిస్తే గెలిచిన తర్వాత పార్టీని,కార్యకర్తలను మోసం చేసి బిఆర్ఎస్ పార్టీలోకి జంప్ అయ్యింది నిజం కాదా అన్నారు. పాయం వెంకటేశ్వర్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో దూసుకుపోతున్నారన్నారు.వచ్చే 2029 ఎన్నికలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మా పాయం వెంకటేశ్వర్లుని డేబ్బై వేల మెజారిటీతో గెలిపించుకోవడం జరుగుతుందని ఆయన సవాల్ విసిరారు.పినపాక గడ్డ అప్పుడు ఇప్పుడు ఎప్పుడు కాంగ్రెస్ అడ్డా అని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవలన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె మదర్ సాహెబ్,మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు,తోలం అర్జున్,మాదె రామనాథం,మాదే పాపారావు,ఎట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యంతో సింగరేణికి ముప్పు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: రాజకీయ జోక్యం, ఎమ్మెల్యేలు, ఎంపీల అజమాయిషీతో సింగరేణి సంస్థ పురోభివృద్ధికి ఎంతో ఆటంకం ఏర్పడుతుందని ఏఐటీయూసీ కేంద్ర కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య అన్నారు. ఆదివారం ఏరియాలోని జీఎం కార్యాలయంలో ఏఐటీయూసీ అన్ని ఏరియాలు, విభాగాల కార్మికులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీఎం కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 139 సంవత్సరాల సింగరేణిలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ జోక్యం ఎక్కువవుతుందని ఫలితంగా అధికారులపై ఆ ప్రభావం పడటం వల్ల ఉత్పత్తి, ఉత్పాదకతకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. రాజకీయ ఒత్తిడిలకు అధికారులు తలొగ్గకుండా ఉద్యోగులతో కలసికట్టుగా ముందుకు వెళ్లినప్పుడే సంస్థ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇల్లెందు మనుగడకు కృషి చేయాలని, నూతనంగా ప్రారంభించే ఓసీలో బొగ్గు వెలికితీసే పనులను సింగరేణి చేపట్టాలని, కోయగూడెం ఓసీ ప్రయివేటు పరంకాకుండా చూడాలని, 21, 24ఏరియాల నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ అందించాలని జీఎంను కోరారు. ఏరియాలో సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి అందరి తోడ్పాటు ఉండాలని, కాంట్రాక్టు కార్మికుల సహకారం నేడు ఎంతో కీలకమైందని తెలిపారు. ఇల్లెందు ప్రాంత అభివృద్ధికి నూతన గనుల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు దాసరి రాజారాం, సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, షేక్ ముస్తఫా, బందం నాగయ్య, గుగులోత్ కృష్ణ, దేవరకొండ శంకర్, లచ్చిరామ్, యుగేందర్, నూనె శ్రీనివాస్, బొల్లెద్దుల శ్రీనివాస్, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నతంగా అయ్యప్పస్వామి పడిపూజ

**-హరిహర క్షేత్రంలో మార్మోగిన అయ్యప్ప నామస్మరణలు**

**-పడిపూజలో అశేషంగా పాల్గొన్న అయ్యప్పలు, భక్తులు**





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలోని హరిహర క్షేత్రంలో అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని మహోన్నతంగా చేపట్టారు. ఇల్లెందు నియోజకవర్గంలోనే అతిపెద్ద ఆలయంగా హరిహర క్షేత్రం అయ్యప్పస్వామి ఆలయం విరాజిల్లుతుంది. ప్రతి యేటా వేల సంఖ్యలో అయ్యప్పమాలలు వేసుకునే వారి సంఖ్య పెరుగుతూనే వస్తుండటంతో ఆలయం కిక్కిరిసిపోతుంది. ఆదివారం అయ్యప్పస్వామి పడి పూజా కార్యక్రమాన్ని ఎంతో వైభవోపేతంగా ఆధ్యాత్మికతతో ఆలయ చైర్మెన్ గందె సదానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహాపడి పూజా కార్యక్రమానికి వందల సంఖ్యలో అయ్యప్పమాలధారులు, భక్తులు హాజరై అయ్యప్పస్వామి పూజా కార్యక్రమాలను కనులారా తిలకించారు. పడిపూజా కార్యక్రమంలో బాగంగా అయ్యప్పస్వామి వారి సంకీర్తనలు, శరణాలతో ఆలయ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మికతను సంతరించుకుంది. పడిపూజా కార్యక్రమంలో బాగంగా భక్తులు పూజలో లీనమై స్వామివారి నామస్మరణలను స్మరించుకుంటూ తన్మయత్వాన్ని పొందారు. విఘ్నేశ్వరస్వామి, సుబ్రమన్యేశ్వరస్వామి సహిత అయ్యప్పస్వామి వారి దివ్వదర్శనంకై భక్తులు తపించిపోయారు. అనంతరం ఆలయంలో అయ్యప్పలకు, భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు, ఈవో తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలపై చలో హైదరాబాద్

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ఇఫ్టూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఇఫ్టూ కార్యాలయంలో గురువారం ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడుతూ గడిచిన మూడు మాసాలుగా వేతనాలు లేక కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాల, రూ.26వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారమవుతాయని భావించిన కార్మికులకు ప్రభుత్వం నిరాశే మిగిల్చిందని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారీ ఆందోళనలు చేపడుతామన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 13వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జటంగి వెంకన్న, కొక్కు సారంగపాణి, నరాటి వెంకటేశ్వర్లు, సామెల్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాల పెంపునకు ఛలో అసెంబ్లీ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు నిర్ణయాన్ని అసెంబ్లీ సమావేశంలో ప్రకటించాలని టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్‌షావలి డిమాండ్ చేశారు. ఆదివారం జేకే సివిల్ కార్యాలయం మస్టర్ అడ్డావద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సమస్యలను వదిలేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నడుస్తున్న సింగరేణిలో కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నేటికీ కార్మిక శాఖ మంత్రిలేకపోవడం వల్ల కార్మికుల హక్కులను సాధించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై ప్రకటన చేయాలని, సింగరేణిలో పెనాల్టీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల దశల వారీ ఆందోలనలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, గాదె రాజేశ్వరి, భూక్య విజయ, లింగమూర్తి, తరుణ్, మంజు, ప్రణయ్, మల్లిక, సైదా తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### పల్లెలను అభివృద్ధి చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే కోరం



టేకులపల్లి, ప్రభాతవార్త: పల్లెలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం పలు పంచాయతీల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి మండలంలోని 11 పంచాయతీల్లో రూ.1.63 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీల కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు. పాత తడికలపూడి, స్టేషన్ తడికల పూడి, ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, సులానగర్, చింతలంక, బిల్లుడు తండా, తొమ్మిదోమైల్ తండా, బేతంపూడి, సామ్య తండా, బోడు, పాతర్లగడ్డ, బండ వారి గుంపు గ్రామాల్లో సైడు కాల్వల నిర్మాణం, వాగులపై వంతెనల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ముత్యాలం పాడు గ్రామంలో తన గురువు ఎండి గాలీబ్ ను కలిసి ఆరోగ్య పరిష్టితిని అడిగి తెలుసుకున్నారు. రామచంద్రునిపేట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేశెట్టి ఖాదర్ బాబు ఇంటి వద్ద తేనీటి విందు స్వీకరించారు. మాజీ సర్పంచ్ ఈసాల దేవయ్య సతీమణి పెద్దకర్మ హాజరై కుటుంబాన్ని పరామర్శించారు. మొక్కంపాడు గ్రామంలో సైడ్ కాల్వలకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, ఏఈ నవీన్, మాజీ ఎంపీపీ బానోత్ మోనిక, శంకర్ నాయక్, నాయకులు ఈది గణేష్, మధు రెడ్డి, అన్నారపు రవికుమార్, సతీష్, మోకాళ్ళ పోశాలు, ఇస్లావత్ రెడ్యానాయక్, సర్దార్, లక్ష్మయ్య, బండ్ల రజిని, శ్రీను, రావూరి సతీష్, సుధాకర్, సుదీప్, రమేష్, రాందాస్, శేఖర్, ఉండేటి ప్రసాద్, బుచ్చరాములు, తెల్లం రామచంద్రు, జారే వెంకన్న, ఊకె నాగులు, శివలాల్, తదితరులు పాల్గొన్నారు.

### సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర ప్రారంభం



టేకులపల్లి ప్రభాతవార్త : బంజారాలు మాట్లాడే భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్లో చేర్చి అధికార భాషగా గుర్తించాలని జాతీయ కమిటీ, సెంట్రల్ కమిటీ సభ్యులు ఇస్లావత్ లక్ష్మణ్,ప్రేమ్ సింగ్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులుఆంగోత్ రాంబాబు నాయక్ అన్నారు. సామజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో గిరిజనులకు జరుగుతున్న దాడులు, అరికట్టాలని గిరిజా..న చట్టాలను పాలకులు కాలరాయకుండా చేస్తున్న కుట్రలు మానుకోవాలని సామాజిక న్యాయం.. రాజ్యాధికార లక్ష్యం..“ పేరుతో సేవాలాల్ ఆధ్వర్యంలో సేన ప్రజా రగ్ జోళ్ యాత్రను టేకులపల్లి లో ఆదివారం ప్రారంబించారు. ఈ యాత్ర భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాల్ పల్లి, మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ మీదుగా కొనసాగి ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 26 న ముగుస్తుందని తెలిపారు. టేకులపల్లి సేవాఘడ్లో ప్రజా రగ్ జోళ్ యాత్రను ప్రారంభించారు. ప్రేమ్ సింగ్ మహారాజ్ రాష్ట్ర నాయకులూ ఆంగోత్ రాంబాబు నాయక్ కు తిలకం దిద్ది ప్రారంభించారు. ప్రారంభ సభ లో జాతీయ కమిటీ, సెంట్రల్ కమిటీ సభ్యులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న గిరిజనులే రాబోయే కాలంలో ముఖ్యమంత్రి ఫీఠం ఎక్కుతారని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు దారావత్ సురేష్ నాయక్ అధ్యక్షత వహించగా, సేవాలాల్ సేన నాయకులు దారావత్ ప్రేమ్చంద్ నాయక్, భూక్యా చిన్నబాబు నాయక్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోదండ రామాలయ భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



*దమ్మపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వగ్రామం గండుగులపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న కోదండరామాలయ శంకుస్థాపనలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఆదివారం ఉదయం జరిగిన భూమిపూ జలో తుమ్మల తనయుడు యుగంధర్‌తో కలిసి శంకుస్థాపన పనుల్లో పాల్గొన్న జారె ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి జారెను సన్మానించింది.



ఈ కార్యక్రమంలో ఎర్రా వసంతం, కోటగిరి బుజ్జిబాబు, తుమ్మల శేషుబాబు, మడకం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శ్రేయస్సుకై కృషిచేసిన సంఘం పిఆర్‌టియు మాత్రమే

### -పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు



*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ శ్రేయస్సుకై కృషిచేసిన సంఘం పిఆర్‌టియు మాత్రమే అని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిఆర్‌టియు కృషితో తెలంగాణ రాష్ట్రంలో వేలకొద్ది ఉపాధ్యాయ పదోన్నతులు, నూతన నియామకాలు జరిగాయన్నారు. ఉపాధ్యాయులుగా మీ బాధ్యతలను గౌరవప్రదంగా నిర్వహించి గ్రామంలోని ప్రతీపిల్లాడు మన పాఠశాలలో చదవాలి అనే ధృడ సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులకు సేవా గ్రంధాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె రవి, మండల అధ్యక్షులు రాంప్రసాద్, బి సత్యనారాయణ, ప్రసాద్, అప్పారావు, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

మండలంలోని పలు అమ్మవార్ల ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. మండలంలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ



చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో, వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవస్థానంలో అదే విధంగా మండల శివారు గుబ్బలమంగమ్మ తల్లి దేవాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మొక్కుబడులు చెల్లించుకొని అమ్మవార్లకు పూజలు చేశారు.

## రైతాంగ మన్ననలు పొందాలి: ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

నూతన వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం రైతులకు సదుపాయాలు కల్పిస్తూ రైతాంగ మన్ననలు పొందాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. చైర్మన్‌గా వాసం రాణి, వైస్ చైర్మన్‌గా కణితి సత్యనారాయణతో పాటు నూతనంగా నియమితులైన డైరెక్టర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ మార్కెట్ కమిటి అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటి అధికారి నరేందర్, దమ్మపేట కార్యదర్శి రాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పేటేటి నర్సింహారావు, ఐదు మండలాల నాయకులు, మార్కెట్ కమిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘ సమావేశం



*దమ్మపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

స్థానిక వాసవి భవన్‌లో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘ సమావేశం నిర్వహించారు. సంఘం ఏర్పాటు కాబడి ఏడాది పూర్తవుతున్న నేపధ్యంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో పట్టణ ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ దమ్మపేటలో జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు పూర్తి స్థాయిలో జడ్జిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రెసిడెంట్ దారా ప్రసాద్, సెక్రటరీ పశుపతి, సాయిరాం, ట్రెజరర్ దారా వెంకటేశ్వరావు, లక్ష్మినారాయణ, ప్రదీప్‌సాయి, వినోద్ గుప్త సభ్యులు పాల్గొన్నారు.

## నూతన మసీద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

మండలంలోని ముష్టిబండ గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీద్ ప్రారంభోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ముస్లిం నాయకులతో కలిసి ఆదివారం మజీద్‌ను ప్రారంభించారు. అనంతరం జారె మాట్లాడుతూ నూతన మజీద్ ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగాఉందన్నారు. నియోజకవర్గంలో ఉన్న మసీద్‌లకు మర్మత్తులు, షాదీఖానా, ఉర్దూగర్, ఈద్గాలకు, కభరిస్తాన్‌ల అభివృద్ధికి తాను పాటుపడతానని మౌజన, ఇమామ్లకు వేతనాలు ఇచ్చే విధంగా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, సయ్యద్ సర్దార్, ఎండి అంజుమ్, షేక్ మీరా, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకారం.



*దమ్మపేట రూరల్ ,డిశంబర్ 8 ప్రభాతవార్త :*

దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లతో కలిసి 12 మంది పాలకమండలి సబ్యులతో ఆదివారం ప్రమాణ స్వీకారం జరిపారు. స్థానిక అశ్వారావుపేట శాసనసబ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షత న నూతన పాలకమండలిని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చేసిన కార్యక్రమంలో చైర్మన్ గా వాసం శ్రీనివాస్,వైస్ చైర్మన్ గా కణితి సత్యనారాయణ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ములకలపల్లి, అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకు ఈ యార్డు కేంద్రంగా ఉందని తెలిపారు. పలు మండలాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు కార్యదర్శి రాము నాయక్ తో పాటుగా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనులందరిని షెడ్యూల్ ట్రైబల్‌లో చేర్చాలి



*కామేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

బంజరాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీ ఈటెల రాజేందర్‌ను టెలి కమ్యూనికేషన్ సభ్యులు భట్టు నాగేశ్వరరావు ఆదివారం కోరారు.దేశ వ్యాప్తంగా 13కోట్ల మంది బంజరాలు తమ ఆచార వ్యవహారాలు వేషభాషలు ఒకేలా ఉన్నందున గిరిజనులందరిని షెడ్యూల్ ట్రైబల్‌లో చేర్చాలని,రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో బంజారా భాషను చేర్చాలని అన్నారు.బంజరాల ఆరాధ్య దైవమైన సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని,శ్రీ హాథీరామ్ మహారాజ్ దేవాదాయ భూములను దేశవ్యాప్తంగా పరిరక్షించాలని, తపస్విశ్రీ రాంరావ్ మహారాజ్ సేవలను గుర్తించి భారతరత్న అవార్డుతో గౌరవించాలని,లక్కిస బంజారా విగ్రహంను భారత పార్లమెంట్ ఆవరణంలో ఆవిష్కరించాలని మల్కాజగిరి పార్లమెంట్ సభ్యులు,లోక్‌సభ జాయింట్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్‌ను మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో టెలికం సభ్యులు బట్టు నాగేశ్వరరావు కలిసి విన్నవించారు.ఆయా సమస్యలను ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ ఈటెల స్పష్టం చేసినట్లు భట్టు నాగేశ్వరరావు,కళ్యాణ్‌నాయక్‌లు విలేకరులకు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి, ప్రజాకవి, గాయకుడు భట్టు వెంకన్న, ఆర్.మోహన్‌సింగ్, ఉద్యోగ సంఘాల నాయకులు రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యమ్మార్పీయస్ కొణిజర్ల మండల అధ్యక్షుడిగా ఇలారపు మురళి.




**కొణిజర్ల డిసెంబర్ 08 ప్రభాత వార్త :** మాదిగ రాజర్వేషన్ పోరాట సమితి కొణిజర్ల మండల అధ్యక్షుడిగా చిన్నమునగాల గ్రామానికి చెందిన ఇలారపు మురళి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆదివారం స్థానిక కొణిజర్ల మండల కేంద్రంలో కొణిజర్ల ఎస్సి కమ్యూనిటీ హాల్ నందు యమ్మార్పీయస్ మండల మహాసభ విజయవంతంగా జరిగింది. ఇట్టి సభ అనంతరం నూతన అధ్యక్ష ఎన్నిక జరిగగా యమ్మార్పీయస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఇస్నేపల్లి అశోక్ మాదిగ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎంఎస్పి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగలు చిన్నమునగాలకు చెందిన ఇలారపు మురళిమాదిగ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మురళి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతీరోజూ ఎక్కడో ఓచోట దళితులపై దాడులు చోటుచేసుకోవడం నిత్యకృతమై వివక్షతకు గురౌతున్నారని ఇట్టి ధోరణి తెలంగాణలో అధికంగా ఉండడం దురదృష్టమని తెలిపి, ఇట్టి వివక్షతను రూపుమాపాలంటే దళితులందరు సంగటితమై పోరాడాలని, అదేవిదంగా ఎస్సిల్లో రిజర్వేషన్ల సాధనే దెయ్యంగా ముప్పై యేండ్లుగా పనిచేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు గౌరవ మందకృష్ణ మాదిగ కృషి ఫలితమే సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు ద్వారా రిజర్వేషన్లు సాధించుకున్నామని, అట్టి రిజర్వేషన్లను ఆయా రాష్ట్రాలు అమలు చేయడం జాప్యం జరుగుతుందని మాదిగలు ఏకమై రిజర్వేషన్లు అమలు జరిగేవరకు గౌరవ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరో పోరాటానికి సిద్ధమై కదిలి రావాలనే పిలుపులో భాగం కావాలని కోరినారు. ఇట్టి పోరాటానికి నాపై విశ్వాసంతో కొణిజర్ల అధ్యక్షుడిగా ఎన్నుకొని పదవి భాద్యతలు ఇచ్చిన యమ్మార్పీయస్ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపి, వారి ఆధ్వర్యంలో మండలంలో మాదిగలు, దళితుల సమస్యలపై బలంగా పోరాడడానికి కృషి చేస్తానని తెలిపారు. నూతన కమిటీగా ఎంఎస్పి కొణిజర్ల అధ్యక్షులుగా చాట్ల భాస్కరావు మాదిగ, యమ్మార్పీయస్ కొణిజర్ల అధికార ప్రతినిధిగా జర్నలిస్ట్ కోర్లకంటి రవి మాదిగ, ఎంఎస్పి అధికార ప్రతినిధిగా గోరకపూడి బిక్షంబాబు మాదిగ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యమ్మార్పీయస్ జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, అనుబంధ సంఘాలు, ఆయా గ్రామాల మాదిగలు, తదితరులు పాల్గొన్నారు.

# గుబ్బ " తెగులు సోకి రైతుల గుండెల్లో గుబులు

### ఆందోళన చెందుతున్న మిర్చి రైతులు

### రైతుల కంట కన్నీరు

**కారేపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త** కోటి ఆశలతో సాగు చేసిన ఎర్రబంగారానికి ఆదిలోనే తెగుళ్ల ఘాటు తగిలింది. జిల్లాలో గతేడాదికన్నా రెట్టింపు విస్తీర్ణంలో సాగవుతున్నమిర్చి పంటకు ఆకుముడత మొజాయిక్ వైరస్(గుబ్బరోగం) సోకి అన్నదాతను అతలాకుతలం చేస్తోంది. గతేడాది నల్లతామర పురుగులు చేసిన నష్టం మరవకముందే ఈసారి ఆరంభంలోనే వైరస్ తెగులు ప్రతాపం చూపిస్తోంది. మార్కెట్లో క్వింటాలుకు రూ. 24 వేల పైచిలుకు ధరలు నెలల తరబడి నిలకడగా ఉండటం, పత్తి దిగుబడులు రాక, నిల్వ చేసినా



ధరలు గిట్టుబాటు కాకపోవడంతో రైతులు మిరప సాగుపై దృష్టి సారించారు. ఊరిస్తున్న ధరలతో ఎన్నడూ ఈ పంట జోలికి వెళ్లని రైతులు కౌలుకు తీసుకొని మరీ ఈసారి సాగుకు దిగారు. మండలంలో ఇప్పటికే సుమారు 12 వేల ఎకరాల్లో ఎర్ర బంగారం సాగైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. బోర్లు, బావుల కింద ఆరుతడి పంటగా జూన్ మొదటి వారంలోనే మిర్చి నారు పోసి జులై నెలలోనే సాగు చేయడం ఆరంభించారు. ఈ కాలంలో తోటలు వేసిన పైర్లపై ప్రస్తుతం ఆకుముడత మొజాయిక్ వైరస్ తెగులు ఉధృతమైంది. దీనిని స్థానికంగా రైతులు గుబ్బరోగం అని పిలుచుకుంటున్నారు. పక్షం రోజుల క్రితం అక్కడక్కడా తోటల్లో కనిపించిన వైరస్ అంతటా వ్యాపిస్తోంది. ఈ తెగులు సోకిన మొక్క ఆకులన్నీ ముడుచుకుపోయి ఎదుగుదల పూర్తిగా మందగిస్తుంది. ఈ నేపథ్యంలో మండలంలో ఇప్పటికే ఈ తెగులు నివారణకు నాలుగైదు సార్లు మందులు పిచికారీ చేసినా అదుపులోకి రాక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తెగులు సోకిన మొక్కలను తోట నుంచి తొలగిస్తున్నారు

# షిరిడి సాయి మందిరంలో గాయత్రి హోమం

**వైరా, డిసెంబర్08,ప్రభాతవార్త:** వైరా సాయిబాబా మందిరం నందు విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య గాయత్రి హోమం వారిచే సాయిబాబా మందిరం నందు కమిటీ వారి సారధ్యంలో హోమం నిర్వహించారు. నిర్వాహకులు గాయత్రి హోమం విశిష్టతను వివరించారు. గాయత్రి మంత్రం అత్యంత శక్తివంతమైన మంత్రాలలో ఒకటని రోజు గాయత్రి స్తోత్రానన్ని 300సార్లు ఒక నెలపాటు పునరావృతం చేసే వ్యక్తి ఎంత గొప్పవాడైనా అపరాధం నుండి విముకినత పొందుతాడని వివరించారు. హిందుల్లోని అన్ని వర్గాలు ఈ శ్లోకం యొక్క ప్రాముఖ్యతను అంగీకరిస్తాయి. గాయత్రి మాత సరస్వతి మాతా లక్ష్మీ మాత పార్వతి ముగ్గురు ఒకే రూపంలో



ప్రాతినిధ్యం ఇస్తుందని గాయత్రి అమ్మవారు ఆదిశక్తి యొక్క రూపం అని ఆమె రాజస గుణాన్ని కలిగి ఉందని అందుకే బ్రహ్మశక్తికి మూలం ఆమె బ్రహ్మ దేవుని సృష్టికి మూలం అని వివరించారు. అనంతరం ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందించారు. హోమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచితంగా పూజా సామాగ్రిని విశ్వహిందూ పరిషత్ వారు అందించారు.



సాయిబాబా మందిరంలో జరిగిన హోమంలో 60 జంటలు పాల్గొని నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు అనుమోలు భాస్కర్‌రావు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో సాయిబాబా మందిరం కమిటీ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, లగడపాటి బోస్, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, నల్లమోతు వెంకటేశ్వరరావు, మిద్దె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ జన్మదిన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*ప్రజాపాలన విజయోత్సవ బైక్ ర్యాలీలో పాల్గొనండి...*

*మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి*

**కామేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** కామేపల్లి మండల కేంద్రంలోని రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి భవన్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సోమవారం ఉదయం 10:30గంటలకు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి ఆదివారం తెలిపారు. అదే విధంగా ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా కొత్తలింగాల స్టేజి నుండి ఉదయం 10గంటలకు మోటార్ సైకిల్ ర్యాలీని కామేపల్లి వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల నుండి మోటార్ సైకిల్‌తో వచ్చి ప్రజాపాలన విజయోత్సవ బైక్ యాత్ర, సోనియాగాంధీ జన్మదిన కార్యక్రమంలో పాల్గొనాలని మండల కాంగ్రెస్‌నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ



**కారేపల్లి,డిసెంబర్ 9: ప్రభాతవార్త** సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మున్నూరు కాపు కులస్తుడు పొట్లకాయల వెంకటేశ్వర్లు కుటుంబానికి మండలం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు పగడాల మంజుల మాట్లాడుతూ మండలంలోని మున్నూరు కాపులంతా ఐక్యతగా ఉంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. గతవారం మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన సమారాధనకు నలుమూలల నుండి తరలివచ్చి విజయవంతం చేసిన మున్నూరు కాపు కులస్తులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు ఆడప పుల్లారావు, పొట్లకాయల రమేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్, కోశాధికారి వాకాటి సురేష్, పగడాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే..



**కారేపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త** మండల భాగ్యనగర్ తండ మాజీ జడ్పీటిసి వాంకోడోత్ జగన్ నాయక్ కుమారుడు వాంకుడోత్ సందీప్‌హిమ బిందు వివాహానికి ఆదివారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియ రాములు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోనూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉన్నం వీరేందర్, అడ్డగోడు ఐలయ్య, పప్పుల నిర్మల, అజ్మీర వీరన్న, పిల్లి వెంకటేశ్వర్లు, ధారావత్ మంగీలాల్, ఇస్లావత్ సుజాత బన్సీలాల్, జాల సాంబ, మూడు మోహన్, చాందిని పాల్గొన్నారు

## తెలుగుదేశంతోనే సామాజిక అభివృద్ధి

**కారేపల్లి, డిసెంబర్ 8 ప్రభాత వార్త :** బడుగు బలహీన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని టిడిపి సింగరేణి మండల నాయకులు పోలూరి రామారావు అన్నారు. ఆదివారం మాదారం, గుంపెల్ల గూడెం తోపాటు పలు గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు చేపట్టారు. అణగారిన వర్గాలను ఉన్నత స్థితికి తెచ్చేందుకే స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. అన్ని వర్గాలకు నేనున్నాను అని భరోసా కల్పించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీ రామారావు కొనియాడారు. టిడిపి సభ్యత్వ నమోదుకు గ్రామాలలో మంచి స్పందన లభిస్తోందన్నారు. జోరుగా సభ్యత నమోదు కార్యక్రమం సాగుతోందని ఉత్సాహంగా పార్టీలో చేరేందుకు కార్యకర్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దూళిపాళ్ల భాస్కరరావు, వేములూరి కోటాచారి, చిర్రా భద్రయ్య, పాటి వెంకటేశ్వర్లు, శేషయ్య, బందెలి, రామకృష్ణ, నాగండ్ల వెంకన్న, మాసారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏరుగట్ల రైతుల ఘోస ఎవరికీ పట్టదా..?



**పెనుబల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఏరుగట్లకు చెందిన సుమారు వంద మంది రైతులు మా ఘోస మీకెవరికీ పట్టదా... అంటూ ప్రభుత్వాన్ని, జిల్లా మంత్రులను వేడుకొంటున్నారు. గ్రామంలో వరి పండించిన సుమారు వంద మంది రైతులు 25 లారీల ధాన్యం గత నెల రోజుల క్రితం పొలాల నుండి కోసుకొచ్చి, కల్లాల్లో పోసి ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా ధాన్యాన్ని సిద్ధం చేశారు. అట్టి ధాన్యాన్ని జిల్లా అధికారులు, మండల అధికారులు, వివిధ పార్టీల అధినాయకత్వాల దృష్టికి తీసుకెళ్ళినా తమ ధాన్యాంను కాటాలు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా వాతావరణం మేఘావృతమై వర్షం పడే సూచనలు కనబడుతుండటంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, అదే విధంగా జిల్లా వ్యాప్తంగా, ప్రతి గ్రామంలోనూ ధాన్యం ఎక్కడా పోస్తే అక్కడకే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెళ్ళి, తేమ శాతం గుర్తించి, కాటాలు వేస్తుండగా అందుకు భిన్నంగా మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామంలో జరుగుతుండటంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్ళను రాజకీయ ఆధిపత్యం కోసం వాడుకోవడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వంలో లేని సమస్యలు ఈ ప్రభుత్వంలో ఎందుకు సృష్టిస్తున్నారని, రాజకీయాలకతీతంగా రైతులకు న్యాయం చేయాల్సి న రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా మంత్రులు ఆ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని 32 గ్రామపంచాయితీలలో ఏ ధాన్యం కొనుగోలు కేంద్రంలో లేని సమస్య ఏరుగట్లలో ఎందుకు తలెత్తుతుందో అధికారులు పరిశీలించాలన్నారు. జిల్లా కలెక్టర్ సైతం ఈ గ్రామ రాజకీయాలు మీరు మీరు చూసుకోవాలని సమాధానం చెప్పడంతో ఇంకా మాకు న్యాయం చేసేదెవరూ అని వారు వాపోతున్నారు. అధికార యంత్రాంగం, జిల్లా మంత్రులు ఇకనైనా ఈ విషయంలో జోక్యం చేసుకుని ఆరుగాలం శ్రమించి పండించిన లక్షలాది రూపాయల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసి, మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

### సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి

# పరిచిందెవరో బహిరంగ చర్చకు సిద్ధం

**- మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు**



**పెనుబల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

గడిచిన 15 సంవత్సరాలుగా మూడు పర్యాయాలు సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచిందెవరో ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలుసునని.. అభివృద్ధిపై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధం కావాలని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సవాల్ విసిరారు. ఆదివారం నాయకులు వంగా గిరిజాపతి నివాస గృహంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గానికి పదిహేను సంవత్సరాలుగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పరిచారని, వాగ్దానాలతో అధికారం చేజిక్కించుకున్న విషయాన్ని ప్రజలకు వివరించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యపై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రశ్నించే దానిని జీర్ణించుకోలేని కొందరు స్వార్ధ పూర్తి రాజకీయాలు చేస్తున్నారని, మాజీ ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేసే ముందు అభివృద్ధి పనులతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. పెనుబల్లి, సత్తుపల్లి, కల్లూరు ప్రభుత్వ వైద్యశాలలను వంద పడకల వైద్యశాలలుగా ఆధునీకరించిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. గ్రామాలలో ఏ వీధి చూసినా సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, కమ్యూనిటీ హాల్, రైతు వేదికలు, పల్లె దవాఖానాలు, గంగదేవిపాడు బ్రిడ్జి, ఎల్ఎస్ బంజర్ బ్రిడ్జి, అగ్రహారం, గంగదేవిపాడు, లింగగూడెం, రామచంద్రరావు బంజర్ బీటీ రోడ్ల నిర్మాణం బీర్ఎస్ పార్టీ హయాంలో కోట్లాది రూపాయలతో భూమి పూజ చేసిన పనులకు నేటికీ నిధులు మంజూరు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు నిదర్శనం అన్నారు. దళితుల ఆత్మగౌరవం కోసం బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రపంచం గర్వపడేలా నిర్మించింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కనగాల వెంకట్రావు, చెక్కిలాల లక్ష్మణ్‌రావు, మందడపు అశోక్‌కుమార్, టివి. రామారావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, నరుకుళ్ళ రాధాకృష్ణ, కొప్పుల గోవిందరావు, గౌస్‌పాషా, మల్లెల శ్రీను, వంగా గిరిజ, లగడపాటి శ్రీను, చలపతిరావు, తావూ నాయక్, ఏటుకూరి వెంకటప్పారావు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రాగమయి



**కల్లూరు, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం, కల్లూరు ఎన్ఎస్‌పి, పుల్లయ్య బంజర్ రోడ్, జిడిబి పల్లిలో ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌పి, పుల్లయ్య బంజర్ రోడ్‌లోని పల్లె దవాఖానాలు డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం లక్కినేని కృష్ణ గృహంలో విందు విరామం తీసుకుని విలేకర్ల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ తరువాత రైతు ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సంవత్సరంలో అభివృద్ధి చేసిన పథకాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఇంఛార్జి ఎస్సై వెంకటేష్, ఎఎంసి చైర్మన్ బాగం నీరజా దేవి, పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యం బాబు, లక్కినేని కృష్ణ, యువ నాయకులు ఆలకుంట నరసింహారావు, పెద్దబోయిన శ్రీనివాస రావు, తోట సుబ్బారావు, ప్రవీణ్, రాజబోయిన శ్రీనివాసరావు, కంభంపాటి పుల్లాచారి, దండు రాములు, బాను, వంశీ నాయక్, మట్టా రామకృష్ణ, గూగుల్ ప్రసాద్ నాయక్, బానోత్ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు తమ పర్యటనలో భాగంగా పలు వినతులను స్వీకరించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 72 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు



**సత్తుపల్లి డిసెంబర్ 8 ప్రభాతవా ర్త**

సత్తుపల్లి బండి శోభనాశలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకొని 72 సంవత్సరాల తర్వాత విద్యార్థులు ఆదివారం అపూర్వ కలయిక జరిగింది. ఇన్ని సంవత్సరాల తర్వాత వ్యాపార రాజకీయ వివిధ హోదాల్లో నిమగ్నం అయి ఉన్న వీరంతా కలుసుకొని ఒకరినొకరు చిన్ననాటి జ్ఞాపకాలు ముచ్చట్లు చెప్పుకొని ఆత్మీయ అలింగనం చేసుకొని వారి కుటుంబ విషయాలు తెలుసుకొని సరదాగా ఆదివారం గడిపారు. ఈ కళాశాలలో 1972 సంవత్సరంలో మొత్తం 51 మంది కాను 18 మంది చనిపోగా వారికి ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. . ఈ సందర్భంగా కళాశాలకు పూర్వ విద్యార్థులు తరఫున రూ పదివేల రూపాయలు విరాళంగా అందించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వారిలో కొత్తూరు ప్రభాకర్ రావు, చంద్రశేఖర్ రావు, భాస్కర్రెడ్డి, రఘుపతిరెడ్డి ,సత్యనారాయణరెడ్డి, దేవరాజు కేశవరావు, కుమారస్వామి, కిశోరేకుమార్రెడ్డి, లక్ష్మణాచార్యులు, మస్తాన్ అలీ, సుధాకర్, సుబ్రమణ్యశాస్త్రీ, సుబ్బారావు ,పుల్లారెడ్డి ,సుందరయ్య ,సంజీవరావు, మాదిరాజు వెంకటేశ్వరరావు, అల్లూరి వెంకటేశ్వరరావు , వెంకటేశ్వరరావు వీరభద్రం ,యేసుపాదం, రామచంద్రుడు,. వారి బ్యాచ్ గుర్తుగా కిలేజి కి పదివేల రూపాయల విలువ గల ప్రింటర్ ను వితరణ గ ఇచ్చినారు.

## కౌన్సిలర్ను పరామర్శించిన చైర్మన్ మహేష్



**సత్తుపల్లి డిసెంబర్8 ప్రభాతవా ర్త**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్ అద్దంకి అనిల్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ కుసం పూడి మహేష్ కౌన్సిలర్ షేక్ చాంద్ పాషాలు ఆదివారం స్వగృహానికి వెళ్లి భూలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాతృమూర్తి భూలక్ష్మి ఎలా చనిపోయారు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం అనిల్ కుటుంబానికి చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్స్ చాంద్ పాషా, నరుకుళ్ళ శ్రీను, మేకల నరసింహ రావు సానుభూతి తెలిపారు...



# ఉచిత నెలనెలా వైద్య శిబిరం విజయవంతం

*నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*
అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ (సిపిఎం కార్యాలయం) నందు ఉచితంగా నిర్వహించిన 24వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 200 మంది రోగులకు వైద్యులు వైద్య సేవలు అందించారు. ఇందులో 95 మందికి బిపి, షుగర్, జనరల్ వైద్య సేవలు అందించారు. అలాగే, 105మందికి శరత్ మాక్సి విజన్ వారిచే కంటి

వైద్య పరీక్షలు చేసారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్, ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసన్) రోగులకు వైద్య సేవలు అందించారు. అలాగే, బిపి, షుగర్ రోగులకు వంద రూపాయలకే నెలకు సరిపడా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి

రామారావు మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలను అందించేందుకు గాను ఉచిత వైద్య శిభిరాలను విస్తృతంగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి విశేషంగా



స్పందన లభించిందని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింతగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల నెలా వైద్య శిభిరంను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంను విజయవంతం చేసిన వైద్యులు, గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎస్‌కే.తానీషా, వసుంధర ఒకేషనల్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్థులు రోగులకు ఇతరత్రా



వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, కార్యదర్శి కేవి రామిరెడ్డి, సభ్యులు, వాలంటీర్‌లు గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎస్‌కే.జమాల్‌పాషా, ఎస్‌కే.అబ్దుల్ రహీం, ఎస్‌కే.అబ్దుల్, దండా సూర్యనారాయణ, వల్లంచెట్ల భాస్కరరావు, చెరువు నర్సింహారావు,

మంకెనపల్లి నర్సింహారావు, పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, కొంగర నారాయణరావు, ఏలూరి కోదండరామారావు, డి.నాగేశ్వరరావు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల లోపమా...? అవగాహన రాహిత్యమా...?

### ఇష్టారాజ్యంగా వరికొయ్యలు తగులబెడుతున్న రైతులు-నిమ్మకు నీరెత్తినట్లు వ్యవసాయశాఖ
### అందుబాటులో ఉండని వ్యవసాయశాఖ అధికారులు-మండలకేంద్రంలో తెరచుకోని ఏవో కార్యాలయం

*కూసుమంచి, (ప్రభాతవార్త) :*
వరికొయ్యలు తగులబెట్టొద్దు..పొలంలోనే కలియదున్నితే భూసారం పెరిగి పంట దిగుబడులు పెరుగుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశోధనల ఫలితంగా రుజువైన సత్యం. మరి అలాంటి పరిశోధనల ఫలితం రైతులకు చేరవేయడంలో వ్యవసాయశాఖ అధికారులు పూర్తిస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి, భూసారం కాపాడడంలో విఫలమవుతున్నారు. దీంతో రైతులు ఎరువుల వాడకం పెరిగేందుకు కారణం అవుతుంది. కూసుమంచి మండల వ్యాప్తంగా వర్షాకాలం వరిసాగైన పొలాలలో నూటికి 75శాతం రైతులు తమ పొలాలలో వరికొయ్యలు కాల్చడం ఇందుకు నిదర్శనంగా కనిపిస్తుంది. వరికొయ్యలు కాల్చడం మూలాన భూమిలో కర్బన సమ్మేళనాలు నశించి, భూమి నిస్సారం అవుతుందని, సహజత్వాన్ని కోల్పోతుందని తద్వారా రెండవపంట ఎదుగుదల, దిగుబడిపై ప్రభావం చూపుతుందని రైతులకు అవగాహన కల్పించడంలో వైఫల్యం చెందారనేది తేటతెల్లమవుతుంది.

**అరాకొర అవగాహన సదస్సులు..**

రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందజేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం క్లస్టర్‌ల వారీగా



వ్యవసాయవిస్తరణ అధికారులను (ఏఈవోలను) నియమించింది. వారివారి పరిధిలోని గ్రామాలలో నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి రైతులను చైతన్యపరచడం వీరి పని. వీరిపై ఏవో, ఏడీఏ స్థాయి అధికారి నిత్యం పర్యవేక్షణ చేస్తుండాలి. కానీ ఏగ్రామంలోకూడా అరాకొరగా కార్యక్రమాలు నిర్వహించి, తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి.

**నెలల తరబడి తెరచుకోని కార్యాలయాలు**

రైతులకు నిత్యం తమకు మండలకేంద్రంలో కేటాయించిన కార్యాలయంలో అందుబాటులో ఉండాల్సిన వ్యవసాయశాఖ అధికారులు నెలల తరబడి తమ కార్యాలయంలో కానీ, గ్రామాలలో నిర్మించిన రైతువేదికలలో కానీ అందుబాటులో ఉండడంలేదనేది అక్షరసత్యం. తమకు కేటాయించిన గ్రామాలలో ఏఈవోలు, తమ



షెడ్యూల్ ప్రకారం ఏవో, ఏడీఏలు మొక్కుబడిగా ఫొటోలకోసమో, తమ పైస్థాయి అధికారులకు తాము ఫీల్డ్‌లోనే ఉన్నామని తెలపడంకోసమో వచ్చి ఆతరువాత తమకు కేటాయించిన కార్యాలయాలకు రావడంలేదనేది కార్యాలయాలను పరిశీలిస్తే అర్థమవుతుంది.

**పెరుతున్న వాతావరణ కాలుష్యం..**
**తరుగుతున్న భూ సారం..**

ఈ రకంగా అవగాహన లోపంతో రైతులు, అనాలోచితంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, భూమిలో సారం తగ్గి రైతులు మళ్లీ ఎరువుల దుకాణాలకు పరుగులు పెట్టి ఖర్చులు అధికమై దిగుబడి అనుకున్నంతరాక అప్పులపాలయ్యే ప్రమాదం ఉందని భూ సార నిపుణులు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక.

*కూసుమంచి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త) :*
తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మంజిల్లా రీజినల్ కమిటీని తల్లంపాడులోని మామిడి తోటలో జరిగిన విద్యుత్ ఉద్యోగుల సమావేశంలో ఎన్నుకున్నట్లు ఆదివారం కూసుమంచిలో నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. గత అధ్యక్షుడు అజ్మీరా రాందాస్ అధ్యక్షతన జరిగిన



సమావేశంలో రీజినల్ ప్రెసిడెంట్‌గా తేజావత్ వెంకటేశ్వర్లు (డీఈ,డీపీఈ) ఎన్నికయ్యారు. రీజినల్ సెక్రటరీగా కూసుమంచి ఏడీఈ కోక్యా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయ్,



ఉపేందర్, ట్రెజరర్‌గా బాలాజీ, లేడీ రిప్రజెంటేటివ్‌గా శశికళ, గౌరవ సలహాదారులుగా శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందా రాథోడ్ పాల్గొన్నారు.

## శ్రీసూర్యదేవునికి అభిషేకములు

*మేళ్లచెరువు డిసెంబర్ 8 ప్రభాతవార్త*
స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సూర్య నమస్కారములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార ్య క్రమాల్లో నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## భక్తరామదాసు ధ్యాన మందిరంను సందర్శించిన రమేష్‌కుమార్



*నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*
ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది, జిల్లా కాంగ్రేస్ సీనియర్ నాయకుడు స్వామి రమేష్‌కుమార్ ఆదివారంనేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరంను సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. భక్తరామదాసు ఆడిటోరియంను ఆయన సందర్శించారు. స్వామి రమేష్‌కుమార్‌కు భక్తరామదాసు ధ్యాన మందిరం విశిష్టతను, రామదాసు జీవిత చరిత్ర విషయాలను భక్తరామదాసు ధ్యాన మందిరం పూజారి సౌమిత్రి రమేష్ వివరించి చెప్పారు. ఈ సందర్భంగా స్వామి రమేష్‌కుమార్ మాట్లాడుతూ భక్తరామదాసు ధ్యాన మందిరంను సందర్శించడం తన అదృష్టమని, ఇది పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు. భవిష్యత్‌లో భక్తరామదాసు ధ్యాన మందిరం మరింతగా అభివృద్ధి చెంది పర్యాటక ప్రాంతంగా విరజిల్లాలని ఆయన మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకున్నారు.

## 5కేఎం పరుగు పందెంలో వెంకట్‌సాయికి రెండవ స్థానం

*నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తిరుపతి నందు జరిగిన 5కేఎం పరుగు పందెంలో బోదులబండ గ్రామంకు చెందిన గండరపు వెంకట్‌సాయి రెండవ స్థానంలో గెలుపొందారు. పరుగు పందెంలో రెండవ స్థానంలో గెలుపొందిన గండరపు వెంకట్‌సాయిని కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకుడు కట్టెకోల నాగార్జున, బోదులబండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు అనంతు కాశయ్య, నేలకొండపల్లి మండల కాంగ్రేస్ మైనార్టీసెల్ అధ్యక్షుడు

షేక్.ఖాజామియా, బోదులబండ సొసైటి డైరక్టర్ గండరపు రామారావు, యువజన కాంగ్రేస్ మండల కార్యదర్శి గుండు మహేష్‌గౌడ్ తదితరులు హర్షం ప్రకటించి అభినందించారు.

## 16 నుంచి జనవరి 14 తేదీ వరకు ధనుర్మాస విశేష ఉత్సవాలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:*
ఈనెల 16వ తేదీ నుంచి వచ్చే జనవరి 14వ తేదీ వరకు శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నందు ధనుర్మాస విశేష ఉత్సవాలను నిర్వహించనున్నట్లు శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కాముని శ్రీకాంత్, ఆలయ ప్రధాన అర్చకులు తూపురాణి మధుసూధనాచార్యులు వెల్లడించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 5గంటల నుండి 7గంటల వరకు శ్రీస్వామి వారి గోదాదేవి అమ్మవారి పూజలు, సేవాకాలం, తిరుప్పావై. పాశుర విన్నపం, భక్తులచే నిత్య గోత్ర నామాలచే పూజా కార్యక్రమాలు, హారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వినియోగాలు నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. జనవరి 10వ తేదీన వైకుంఠ ఏకాదశి ముక్కోటి పర్వదినోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. జనవరి 11వ తేదీన కుడారై ఉత్సవం ,జనవరి 13వ తేదీన గోదాదేవి అమ్మవారి కళ్యాణం నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి, గోదాదేవి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# శానిటేషన్ కార్మికులకు జీతాలు రాక వెతలు

## అర్ధాకలితో అలమటిస్తున్న కార్మికులు

## జీతాలు అడిగితే కార్మికులను బెదిరిస్తున్న కాంట్రాక్టర్!




**సత్తుపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

అసలే చదువు సంధ్య లేని నిరక్షరాసులు ఆపై వారి అవసరాలను ఆసరాగా చేసుకుని నెలలు తరబడి వారితో వెట్టి చాకిరి చేయించుకొని జీతభత్యాలు ఇవ్వకుండా వెన్నుపోటు పొడుస్తున్న కాంట్రాక్టర్ తీరు వెలుగు చూసింది. ప్రభుత్వ వైద్యశాలలో శానిటేషన్ కార్మికులను పనులు చేయించడానికి ప్రభుత్వం ఓ ప్రైవేటు ఏజెన్సీ ద్వారా పనులు కల్పిస్తుంది. ఈ ప్రైవేటు ఏజెంట్లు( కాంట్రాక్టర్) హాస్పటల్లో శానిటైజర్సు పేషెంట్స్ కేరు సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వ జీవో 31 ప్రకారం నెలకు రూ 15,600 లు చెల్లించాల్సి ఉంది. కానీ ఇక్కడ పని చేసే నిరక్షరాస్యులైన కార్మికులకుకాంట్రాక్టర్ నెలకి రూ 10,500 లు మాత్రమే ఇస్తూ మిగతా డబ్బులు మీ పేరుతో ప్రావిడెంట్ ఫండ్,( పిఎఫ్) ఈఎస్ఐ, కట్ అవుతుందని నిరుపేద కార్మికులకు మాయమాటలు చెబుతూ కాంట్రాక్టర్ కార్మికుల పొట్టలు కొడుతున్నాడని బాధిత కార్మికుల నుండి ఆరోపణలు వస్తున్నాయి.ఇచ్చే అతి తక్కువ వేతనం సైతం కాంట్రాక్టర్ 5 నెలలుగా ఇవ్వటం లేదని జీతాలు అడిగినా కార్మికులను కాంట్రాక్టర్ బెదిరిస్తున్నాడని శానిటేషన్ కార్మికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మూడు హాస్పిటల్స్ లో 61 మంది కార్మికులు :**

సత్తుపల్లి నియోజకవర్గంలో మూడు ప్రభుత్వ వైద్యశాలల్లో పారిశుద్ధ్య కార్మికులు 61 మందిని కాంట్రాక్టు పద్ధతిలో అతి తక్కువ వేతనంతో కాంట్రాక్టర్ నియమించుకున్నారు. సత్తుపల్లి వైద్య విధాన పరిషత్ లో 23 మంది, పెనుబల్లి వైద్యశాలలో 24 మంది, కల్లూరు వైద్యశాలలో 14 మంది, చొప్పున మొత్తం 61 మంది పై హాస్పిటల్స్ లో ఎట్టి చాకిరీ చేయించుకుంటూ వారికి సకాలంలో జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇబ్బంది పెడుతుండటంతో కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఎవరు అడిగేవారు లేక పోయేసరికి కాంట్రాక్టర్ ఇస్తాను సారంగా ఆడిందట పాడింది పాటగావ్యవహరిస్తున్నాడని దీనికి ఉదాహరణ జిల్లా కేంద్రమైన ఖమ్మం హాస్పిటల్ లో పనిచేసే కార్మికులకు నెలకు రూ 12,093 రూపాయలు ఇస్తుంటే పై మూడు హాస్పిటల్స్ లో మాత్రం కాంట్రాక్టర్ కేవలం రూ10,500 లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాడు. ఎదురు తిరిగి అడిగిన వారిని కాంట్రాక్టర్ బెదిరి రింపులకు గురి చేస్తున్నాడనికార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇచ్చే అతి తక్కువ వేతనం సైతం నెల నెల ఇవ్వకుండా జాప్యం చేస్తున్నాడని జులై నెల నుండి నవంబర్ నెల వరకు ఐదు నెలలు బకాయి ఉందని జీతాలు రాకపోయేసరికి ఈ నిరుపేద కుటుంబాలు పిల్ల జల్లతో కడుపునిండా తిండి లేక అర్ధాకలతో అలమటిస్తున్నారు. జీతాల గురించి కాంట్రాక్టర్ ని అడిగితే బెదిరింపులు గురి చేస్తున్నాడు తప్ప మా సమస్యల గురించి పట్టించుకోవటం లేదని శానిటేషన్ కార్మికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టు తీరు మార్చుకొని ఐదు నెలలు బకాయిలు సకాలంలో చెల్లించాలని లేనియెడల ఆందోళన చేయటానికి సిద్ధమవుతున్నట్లు శానిటేషన్ కార్మికులు హెచ్చరిస్తున్నారు. మరిన్ని వివరాలు రేపటి పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.

**వైద్యుల వివరణ :**

శానిటేషన్ కార్మికులకు రావలసిన ఐదు నెలల బకాయిల గురించి సత్తుపల్లి పెనుబల్లి సూపరిండెంట్స్ డాక్టరు వెంకటేశ్వర్లు డాక్టరు కిరణ్ దృష్టికి ప్రభాత వార్త తీసుకెళ్లగా కార్మికులకు బకాయిలు రావాల్సిందే వాస్తవమేనని వారికి జీతాలు ఇచ్చేది ఓ ప్రైవేటు ఏజెన్సీ కాంట్రాక్టర్ అని వారన్నారు



# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్)

**ఖమ్మం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

ఖమ్మం విచ్చేసిన రాష్ట్ర మీడియాఅకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ నేతృత్వంలో జర్నలిస్టుల బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. శ్రీనివాస్ రెడ్డికి టీజేఎఫ్ తరుపున పుష్ప గుచ్ఛం అందజేశారు. ఖమ్మం హౌసింగ్ సొసైటీ అంశాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లి మీడియా అకాడమీ పరంగా చొరవ చూపాలని కోరింది. ఖమ్మం జర్నలిస్టుల దశాబ్దాల కల సహకారం చేయాలని విజ్ఞప్తి చేసింది. స్తబాంద్రి హౌసింగ్ సొసైటీ ముఖ్యులు ఐజేయు యూనియన్ మిత్రులతో కలిసి మీడియా ఆకాడమీ చైర్మన్‌కు ఖమ్మం జర్నలిస్టుల సమస్యలను టీజేఎఫ్ నాయకులు వివరించారు. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి పూర్తి వివరాలను తెలుసుకుంటానని జర్నలిస్టుల కోసం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన అంశాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్, సాంబశివరావు, యూనియన్ ముఖ్య నాయకులు ఉదయ్ కుమార్, కృష్ణారావు, రామిశెట్టి విజేత, ఉపేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో కాంగ్రెస్ చేసింది తక్కువ.. చేయాల్సింది చాలా ఉంది

## అమలు చేయకుంటే ప్రజల విశ్వాసం కోల్పోతుంది

## పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

## సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

**రఘునాధపాలెం డిసెంబర్ 7 ప్రభాత వార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు చేసింది చాలా తక్కువ అని చేయవలసింది ఎంతో ఉందని ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల సంవత్సరంలోనే ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విశ్వాసాన్ని కోల్పోతున్నారని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు ఆదివారం రఘునాథపాలెం మండలం చింత గుర్తి గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని రాజకీయాల అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన కోరారు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి మాట ప్రకారం అర్హులైన రైతులందరికీ అలాంటి షరతులు రుణమాఫీ చేయాలని రెండు లక్షల దాటిన రైతు ని కూడా రుణమాఫీ చేయాలని అరకొర రైతుల్ని మాఫీ చేసి ప్రభుత్వం అట్టహాసంగా గొప్పలు చెప్పుకుంటూ ఉన్నారు రుణమాఫీ అవుతుందని రైతులందరూఎదురుచూస్తామన్నారు కానీ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కాలయాపన చేస్తా ఉందని ఆయన అన్నారు రెండు విఫలమైతే రాష్ట్రాన్ని పాసిస్తున్న చేతుల్లోకి పోయే ప్రమాదం ఉందని ఈ ప్రమాదాన్ని గుర్తించి ఎర్రజెండాలు ఏకమై ప్రజా తరుపున పోరాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ పార్టీ మండల నాయకులు షేక్ మదర్సాహెబ్ లింగన్న బోయిన నాగేశ్వరరావు ఆడెపు సంగయ్య సుధ గాని ముత్తిలింగం కవిత రామయ్య తదితరులు పాల్గొన్నారు



# రామయ్య సేవలో ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న కమీషనర్‌కు కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దేవ స్థానం ఆవరణంలోని లడ్డూ, పులిహోర తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా మిథిలా స్టేడియం ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్డును సందర్శించారు. ఆయన వెంట ఏఈఈ వోలు శ్రావణ్‌కుమార్,భవాని రామకృష్ణ, ఈఈ రవీంద్రరాజు, సిబ్బంది, అర్చకులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ఐక్యతను చాటాలి




## ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు

## స్తంభాద్రి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**ఖమ్మం డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం లో స్తంభాద్రి ప్రీమియర్ లీగ్ 6 క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ కుసుమరాజు రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కే నారాయణ రావు మాట్లాడుతూ.. ఖమ్మం నగరం లోని ప్రయివేటు హాస్పిటల్ స్టాఫ్ అందరిని ఐక్యం చేసే పనిలో భాగంగా నిర్వహిస్తున్న క్రీడలు ఖమ్మం వైద్య రంగానికి మంచి పరిణామమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఐక్యత తో పనిచేసేందుకు స్తంబాద్రి మెడికల్ అసోసియేషన్ కు ఖమ్మం ఐఎంఏ పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని అన్నారు. స్తంబాద్రి మెడికల్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. కుసుమరాజు రవి కుమార్ మాట్లాడుతూ ప్రయివేట్ హాస్పిటల్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి ఆయమ్మ నుండి మొదలుకుని మేనేజర్ స్థాయి ఉద్యోగి వరకు ఐక్యమత్యమే లక్ష్యంగా ఈ అసోసియేషన్ ఏర్పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ డాక్టర్ జగదీష్ , డాక్టర్ కూరపాటి ప్రదీప్ ,డాక్టర్ ఎం జీవి ప్రవీణ్ , డాక్టర్ ఆర్ రవి కుమార్ , డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ నందనందన్ , డాక్టర్ గోపగాని సురేందర్ , డాక్టర్ రాజ్ కుమార్ , ఖమ్మం నగరంలోని ప్రముఖ డాక్టర్లు, స్తంబాద్రి మెడికల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు జాగర్లమూడి ప్రసాద్ , విష్ణు,నరేష్, గౌస్ పాషా, సాధిక్, హమీద్, అర్కా వెంకట్, వీర కుమార్, వెంకట్, శ్రావణ్, నరేష్,సుధీర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.